స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

● రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి

● రెండు జిల్లాల అధికారులతో సన్నాహక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం సర్వసన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి సూచించారు. ఖమ్మంలోని టీటీడీసీ భవనంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో కలిసి రెండు జిల్లాల అధికారులతో బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 ఆగస్టులో పంచాయతీ పాలకవర్గాల గడువు ముగుస్తుందని, అంతకు 3 నెలలు ముందుగానే ఎన్నికలు జరిపేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా,

మిగతా 2లో

ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 31 ఆగస్టు 2017 16 పేజీలు

దోమా దోమా ఎందుకు పుట్టావ్?

జిల్లాలో భయపెడుతున్న విష జ్వరాలు

నానాటికీ తీసికట్టుగా పారిశుద్ధ్య నిర్వహణ





కొత్తగూడెం వారాంతపు సంత సమీపంలో రోడ్డుపక్కన కొబ్బరి బోండాలు

జూన్ నుంచి ఆగస్టు 29వరకు రోగులు ఇలా..

మొత్తం జ్వర బాధితులు: 65,697

30 పీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రుల పరిధిలో..

మలేరియా బాధితులు: 218 మంది

డెంగీ 29

టైఫాయిడ్ 13

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే

'దోమా దోమా ఎందుకు పుట్టావ్ అంటే మురుగు గుంతలు.. అపరిశుభ్రం.. నిర్లక్ష్యం చోటిస్తే నేనెందుకు పుట్టను..?' అన్నట్టుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఎక్కడ చూసినా ఖాళీ కొబ్బరిబోండాలు.. ప్రధాన కూడళ్లలో పేరుకుపోయిన తడి చెత్త, ఇళ్ల మధ్యలో పందుల నివాస ప్రాంతాలుగా మారిన మురుగు గుంతలు. ఇవన్నీ నాకు చోటిస్తుంటే పుట్టేస్తానుగా..! అంటూ దోమలు విపరీతంగా విజృంభిస్తున్నాయి. వర్షాలతో ఈ పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. దీంతో జిల్లాలో విష జ్వరాలు ప్రమాదకరంగా పెరిగిపోతున్నాయి. ఇంటికో జ్వర పీడితుడు తయారవుతున్నాడు. జిల్లాలో మూడు నెలల వ్యవధిలోనే ఒక్క ప్రభుత్వ విభాగాల్లో వైద్య సేవలు పొందిన జ్వరబాధితులే 65వేల పైచిలుకు ఉండటం గమనార్హం. ఇక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన, పొందుతున్న వారి సంఖ్యతో కలిపితే ఇది లక్షల్లో ఉంటుంది. ఈ ఏడాదీ డెంగీ భూతం ప్రజలను భయపెడతుండగా ప్రైవేటు వైద్యులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఏజెన్సీ ప్రాంతం అధికంగా ఉండే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. తుంగారం, చంద్రుగొండ, కొత్తగూడెం, సింగభూపాలెం, టేకులపల్లి, ఆళ్లపల్లి, చర్ల, పాల్వంచ, రాఘవాపురం ఇలా పలు ప్రాంతాల నుంచి ప్రజలు జ్వరాల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోనే సగటున ప్రతీ రోజు 150 మంది చికిత్సల కోసం వస్తున్నారు. జిల్లా ఆసుపత్రిగా కొత్తగూడెం ఏరియా ఆసుపత్రి మారడంతో ఆయా మండలాల నుంచి కొత్తగూడెం వస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఒక్క జిల్లాకేంద్రంలోనే ఇప్పటివరకు 15 డెంగీ జ్వర పీడితులు చికిత్స పొందుతూ సాధారణ స్థితికి చేరుకున్నారు. అందులో కొత్తగూడెం రెవెన్యూ

మిగతా 2వ పేజీలో

తర్వాత చూద్దాం..

అనుమతుల్లేకుండానే పురపాలకాల్లో భవన నిర్మాణాలు

ఉన్నా క్షేత్ర స్థాయిలో వ్యత్యాసం

పన్ను రూపంలో రూ.లక్షల ఆదాయం కోల్పోతున్న పురపాలకాలు

ఈనాడు, ఖమ్మం

పురపాలకాల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డే లేకుండా పోతోంది. నగర పాలక సంస్థ/పురపాలక సంఘాలలో అధికారుల ఉదాసీనత, వారి వైఖరి ఈ తంతును పెంచి పోషిస్తోంది. తీసిన నక్షా(ప్లానింగ్) ఒకరకంగా ఉంటే క్షేత్ర స్థాయిలో నిర్మాణాలు మరోరకంగా చేపట్టినా పట్టించుకోవడం లేదు. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు అమ్యామ్యాల వేధింపులను భరించలేకా కొన్నిచోట్ల అనుమతులు తీసుకోకుండా ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. మన జేబు నిండితే చాలు ప్రభుత్వానికి ఆదాయం రాకున్నా ఫర్వాలేదన్నట్టుగా కొందరు అధికారులు సాగిస్తున్న వైఖరి ఎంతో నష్టం తెచ్చిపెడుతోంది. బీఆర్ఎస్ లాంటి క్రమబద్ధీకరణ ప్రక్రియలు ఎన్ని తీసుకొచ్చినా, పెద్ద మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరికలు చేస్తున్నా పట్టణాల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడటం లేదు. కొందరు అపరాధ రుసుంలకు భయపడి అనుమతులు తీసుకుంటున్నా క్షేత్ర స్థాయి నిర్మాణానికి పొంతన ఉండటం లేదు. ఖమ్మం జిల్లాలో ఖమ్మం నగరపాలక సంస్థ, సత్తుపల్లి పురపాలకం, మధిర నగర పంచాయతీలు, భద్రాద్రికొత్తగూడెం

మిగతా 15లో



లడ్డూదర



పాల్వంచ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం ఇది. 1008 రవ్వలడ్డూలను బుధవారం వినాయకునికి ప్రసాదంగా ఉంచారు.

తెరపై ఈనాడు

దుర్గా: ఫిదా పరమేశ్వరి: లై
పూర్ణ: జయ జానకీ నాయకా
విశ్వరూప: వీఐపీ 2
మహేశ్వరి: అర్జున్ రెడ్డి

పాల్వంచలో..

వెంకటేశ్వర: జయ జానకి నాయక,
వేణుగోపాల్: వీఐపీ 2,
శాంతి: అర్జున్‌రెడ్డి

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	92
రిటైల్ ధర	107
చికెన్ విత్ స్కిన్	150
చికెన్ స్కిన్‌లెస్	177

ఇన్వర్టర్లను తక్షణం మరమ్మతులు చేయాలి

కొత్తగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: ఖమ్మం, కొత్తగూడెం భద్రాద్రి జిల్లాల్లోని పలు పీహెచ్‌సీల్లో ఐటీడీఏ ఐఏపీ నిధులు రూ.53 లక్షలతో సోలార్ ఇన్వర్టర్లను ఏర్పాటు చేశారు. ఇవి కొద్ది రోజులకే మరమ్మతులకు గురై మూలనపడ్డాయి. దీంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారింది. దీనిపై 'రూ. లక్షల వ్యయం.. మూలనపడ్డ లక్ష్యం..' శీర్షికన బుధవారం 'న్యూస్‌టుడే' కథనం ప్రచురించింది. దీనికి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల టీఎస్‌ఆర్‌ఈడీజీఎల్ మేనేజర్ శ్రీనివాస్ స్పందించారు. ఆయా పీహెచ్‌సీల్లో మరమ్మతులకు గురైన సోలార్ ఇన్వర్టర్లను సంబంధిత ఏజెన్సీలు తక్షణమే మరమ్మతు చేసి పునరుద్ధరించాలని రాతపూర్వక ఆదేశాలు జారీచేశారు.

ఈనాడు కథనానికి స్పందన

దోమా దోమా ఎందుకు పుట్టావ్..!

(మొదటిపేజీ తరువాయి) డివిజన్‌కు చెందిన ఒక అధికారి సైతం ఉన్నారు. పదిరోజుల క్రితం వరకు డెంగీ జ్వరంతో బాధపడుతూ ఒక రెవెన్యూ అధికారి మంచానపడ్డారు. ఇంట్లోనే డెంగీకి సంబంధించి వైద్యసేవలు పొందుతున్నారు. వారం పాటు వైద్యచికిత్సలు తీసుకునేందుకు సెలువులో ఉన్న ఆ అధికారి ఇటీవలే కోలుకుని విధుల్లోకి చేరారు. ఒక కౌన్సిలర్ ఇంట్లో కుటుంబీకులు సైతం డెంగీ బారిన పడ్డారు. వారు సైతం సత్వరంగా వైద్యసేవలు పొందారు. కొత్తగూడెం ఏరియా ఆసుపత్రి పరిధిలోని పలు ప్రాంతాల్లో డెంగీ బారినపడ్డవారి సంఖ్య పదిహేను వరకు నమోదైంది. కానీ అధికారికంగా లెక్కల్లో మాత్రం అధికారులు ఈ సంఖ్యను జిల్లా వ్యాప్తంగా కేవలం 11 గానే లెక్కల్లో పేర్కొంటున్నారు. వాస్తవానికి జిల్లా వ్యాప్తంగా జ్వర పీడితుల సంఖ్య 30 పీహెచ్‌సీల పరిధిలో 86వేల వరకు చేరింది. డెంగీ బాధితుల సంఖ్య 44 వరకు చేరింది. అయితే ప్రాణాంతకమైన ప్రమాదం ఏమీ లేకపోయినా డెంగీ బారిన పడి కోలుకుంటున్నారు. విషజ్వరాలు, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వాటి బారిన పడటానికి కేవలం దోమకాటు కారణం. దోమల వృద్ధికి అపరిశుభ్రవాతావరణం నెలకొనడమేనని వైద్యాధికారులు సైతం పేర్కొంటున్నారు.

అపారిశుద్ధ్యమే..

అపారిశుద్ధ్య వాతావరణమే ప్రధాన సమస్యగా మారింది. దోమల నివారణ మందు పిచికారీ, ఫాగింగ్ చర్యలు అటకెక్కుతున్నాయి. ఇవన్నీ వెరసి దోమల సంచారం పెరిగిపోతోంది. తేమ కాస్త తగిలితే చాలు దోమలు పుట్టేందుకు ఆస్కారం పుష్కలం. వర్షపునీరు, మురుగు గుంతలు, తాగి పడేసిన కొబ్బరిబోండాల్లో దోమల వృద్ధి అధికంగా ఉంటుంది. వీటి పుట్టుక, పెరుగుదల, సంపర్కం, మళ్లీ దోమలు జననం జరగడానికి కేవలం వారం రోజుల నుంచి రెండు వారాల వ్యవధి చాలు. రెండు వారాల్లోనే లార్వా దశకు చేరుకునే తత్వం ఉన్న దోమల వల్ల కోట్ల సంఖ్యలో పెరిగిపోతున్నాయి. దోమల వృద్ధికి కారణమైన పరిస్థితులు లేకుండా చేస్తే తప్పా నివారణ అనితర సాధ్యంగా గోచరిస్తోంది. కానీ ఇందుకు సంబంధించి ప్రచార కార్యక్రమాలకే పరిమితం అవుతున్న అధికారులు నివారణ చర్యల్లో మాత్రం విఫలమవుతున్నారు.

నిర్లక్ష్యమే శాపం

జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణలో చోటుచేసుకుంటున్న నిర్లక్ష్యం శాపంగా మారుతోంది. కొత్తగూడెం నుంచి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు పక్క, కొత్తగూడెం నుంచి భద్రాచలం వెళ్లే రహదారుల పక్కన, ప్రధాన పట్టణాలైన భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వారావుపేట, మణుగూరు ప్రాంతాల్లోని వ్యాపార కూడళ్లు నివాస గృహాల సమీపంలోనే కొనసాగుతున్నాయి. పట్టణ కేంద్రాల్లో ప్రైవేటు ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులుండడంతో కొబ్బరిబోండాల వ్యాపారానికి గిరాకీ పెరిగిపోతుంది. వాస్తవానికి తాగి పడేసిన కొబ్బరిబోండాలను పురపాలక, నగర పంచాయతీల, పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో వాటిని నిర్వీర్యం చేసేందుకు చర్యలు చేపట్టాలి. కానీ ఇవేమీ జిల్లాలో జరగడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, పారిశుద్ధ్య నిర్వహణ సాగించే సిబ్బంది అలసత్వం వెరసి దోమల జననానికి ఆజ్యం పోస్తున్నాయి. నాలుగు నెలల క్రితం కొత్తగూడెంలో కలెక్టర్, అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన సమయంలో రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. రహదారుల పక్కన చెత్తాచెదారం, తాగిపడేసిన కొబ్బరిబోండాల నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయినా ఎలాంటి స్పందన లేకపోవడం విడ్డూరం. తరుణ వ్యాధుల తరుణంలోనూ సంబంధిత శాఖాధికారులు ప్రచారం పేరుతో ప్రదర్శనలు చేయడం తప్పితే నివారణ చర్యలకు ఉపక్రమించడంలో మాత్రం వెనుకంజ వేస్తున్నారు.

నియంత్రణ చర్యలు పూజ్యం

దోమకాటు నష్టాలు, అవి పుట్టడానికి కారణాలు, వాటి లక్షణాలు, నివారణ మార్గాలంటూ అధికారులు ప్రచారాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. కారణాలను అన్వేషించి కళ్ల ముందు కన్పించే నిర్లక్ష్యాన్ని ఛేదించడంలో మాత్రం చర్యలు పూజ్యంగానే గోచరిస్తున్నాయి. పురపాలకాలు, పంచాయతీ పరిధిలోని అపరిశుభ్రతను తొలగించేందుకు సంబంధిత బాధ్యులను పురమాయించి సత్వర చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రజలను సైతం చైతన్యం చేస్తూనే స్వయంగా శిబిరాలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. జిల్లా అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


వైద్య శిబిరాలను ఏర్పాటుచేయిస్తున్నాం..

కె.దయానందస్వామి, డీఎంహెచ్‌ఓ

జిల్లా అంతటా విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ప్రధానంగా ఎక్కువ సంఖ్యలో మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాల బారిన పడుతున్న జూలూరుపాడు, చర్ల, చండ్రుగొండ తదితర ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నాం. అన్ని పీహెచ్‌సీల పరిధిలో ఎంఆర్ శిబిరాలకు ఇబ్బందులు లేకుండా మలేరియా సిబ్బందిని కేటాయించి శిబిరాలు చేపడుతున్నాం. భద్రాచలం, కొత్తగూడెం ఏరియా ఆసుపత్రుల పరిధిలో డెంగీ జ్వరాల సంఖ్య అధికంగా నమోదవుతున్నట్లు దృష్టికి వచ్చిన నేపథ్యంలో డెంగీ పరీక్షల కిట్లను ఏరియా ఆసుపత్రులకు సరిపడా సరఫరా చేస్తున్నారు. శిబిరాల్లో మందుల పంపిణీకి సైతం చర్యలు తీసుకుంటున్నాం.



గణేశ్‌టెంపుల్ ఏరియాలో తడి, పొడి చెత్త పేరుకుపోయిన దయనీయం



భద్రాద్రి రామాలయ వేళలు

ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీరోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామివారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయస్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహస్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100.

శాశ్వత సేవలు (పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామివారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ.2500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.

స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

(మొదటిపేజీ తరువాయి) ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన మానవ వనరులు సమకూర్చుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలను ముందుగానే తనిఖీచేసి అవసరమైన వాటికి మరమ్మతులు చేపట్టి సిద్ధం చేయాలన్నారు. రెండు జిల్లాల్లో అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలు, ఎన్నికల నిర్వహణ సిబ్బంది, శాంతిభద్రతల పరిరక్షణకు పనిచేయాల్సిన పోలీసు బలగాల వివరాలను ముందుగానే సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల జాబితా, ఓటర్ల జాబితా జనవరి-2018 కంటే ముందుగానే సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్‌లను తప్పనిసరిగా పొందాలని, ఎన్నికల ఖర్చుకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఇందుకు షాడో రిజిస్టర్ నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులు అవినీతికి పాల్పడినట్లు రుజువైతే వారిని పోటీకి అనర్హులుగా పరిగణించాలన్నారు. రిగ్గింగ్, పోలింగ్ కేంద్రాల నిర్బంధం వంటి చర్యలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోటీ చేసే అభ్యర్థులు నిర్దేశించిన వ్యయంకంటే అధికంగా డబ్బు ఖర్చు చేసినట్లు రుజువైతే అనర్హుడిగా ప్రకటిస్తామన్నారు. గత ఎన్నికలు ఉమ్మడి జిల్లాలో మూడు దశల్లో జరిగాయని, పునర్విభజన జరిగినందున ఆయా జిల్లాల అధికారులు తమ వనరుల ఆధారంగా ఎన్ని విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తారనే సమాచారాన్ని అందించాలని సూచించారు. రెండు జిల్లాల్లో గ్రామ పంచాయతీలు, విలీనమైన తండాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని చెప్పారు.

★ **ఖమ్మం కలెక్టర్ లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ** ఎన్నికల కమిషనర్ సూచనల మేరకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో గతంలోలా 3 దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 7,59,470 మంది పంచాయతీ ఓటర్లున్నారని, 1495 బ్యాలెట్ బాక్సులు, 337 ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందస్తు శిక్షణ అందిస్తామన్నారు. 2018 జనవరి నాటికి ఓటర్ల జాబితా సవరణలు పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల నిర్వహణకు సుమారు 6,500 మంది సిబ్బందిని, 1300 మంది పోలీస్ యంత్రాంగాన్ని నియమించనున్నట్లు వివరించారు.

★ **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మాట్లాడుతూ** తండాలు పంచాయతీల్లో విలీనమైనందున గతంలో 2292 వార్డులకు గాను ప్రస్తుతం 3500 వార్డులు అయ్యాయని, మానవ వనరులు, రక్షణ సిబ్బందిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో 4 దశల్లో ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపాదనలు సమర్పిస్తామన్నారు.

సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, కొత్తగూడెం ఎస్పీ అంబర్ కిషోర్‌ఝా, శిక్షణ కలెక్టర్ హన్మంతు కొడింబా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్‌కుమార్, సహాయ కార్యదర్శులు జయసింహారెడ్డి, విష్ణుప్రసాద్, జేసీలు వినయ్‌కృష్ణారెడ్డి, రాంకిషన్, జడ్పీ సీఈఓ నాగేశ్, డీపీఓలు శ్రీనివాసరెడ్డి, లత, ఖమ్మం డీసీపీ గణేశ్, ఏసీపీలు ఇస్మాయిల్, సురేశ్‌కుమార్, ఆర్డీఓలు పూర్ణచంద్ర, నారాయణరెడ్డి, కుముదినిసింగ్, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అదను దాటుతున్నా ఎదురుచూపే!



- ఎరువుల రాయితీ విధానం అమలుపై నిస్తేజం
- ఇంకా డీలర్లకు అందని 'ఈపాస్' యంత్రాలు
- గ్రామీణ ప్రాంతాల్లో అంతర్జాల సమస్య
- కార్యరూపం దాల్చని డీబీటీ విధానం

★ ఎఫ్‌సీఓ 1985 చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం, రైతులకు రాయితీపై ప్రభుత్వం ఇచ్చే ఎరువుల బస్తాలను వాణిజ్య వస్తువుగా మార్చి దాంతో పాటు మరో వస్తువుని రైతులకు అంటగట్టటం తీవ్రమైన నేరం. వాణిజ్య నేరాలకు పాల్పడిన ఎరువుల కంపెనీలు, డీలర్లకు 3నెలల నుంచి 7సంవత్సరాల జైలు శిక్ష లేదా జరిమానా విధిస్తారు.

★ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డీలర్లకు సుమారు 925 ఈపాస్ యంత్రాలు అవసరం కాగా, ఖమ్మం జిల్లాలోని 450 రిటైల్ ఎరువుల డీలర్లకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 475 పంపిణీ కేంద్రాలకు యంత్రాలను అందించాల్సి ఉంది. ఐతే ఈయంత్రాల పంపిణీ, సాంకేతిక బాధ్యతలను రెండు జిల్లాలకు కలిపి కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ప్రతినిధులకు అప్పగించింది. సదరు కంపెనీ యాజమాన్యాలు రెండు జిల్లాలకు కలిపి 922 ఈపాస్ యంత్రాలను గత జులై నెలలో జిల్లా కేంద్రానికి పంపారు. కాగా అధికారులు ఇంత వరకు వాటిని ఎరువుల డీలర్లకు అందించలేదు.

రాయితీ సొమ్ము ఇలా జమ


కొత్త విధానం వల్ల ఎరువులు రిటైల్ డీలర్ సేల్ పాయింట్‌కు చేరిన తర్వాత తనకు రాయితీపై ఎరువులు వచ్చినట్లుగా ప్రభుత్వ వెబ్ సైట్ ఎంఎఫ్ఎంఎస్ నమోదు చేయాలి. అప్పుడు మాత్రమే రాయితీ ఎరువులను రైతులకు విక్రయించేందుకు ఈపాస్ యంత్రం అంగీకరిస్తుంది. ఈయంత్రం ద్వారా రైతు తన ఆధార్ నమోదు చేసి బొటన వేలి ముద్ర అనుసంధానిస్తే తనకు కావాల్సిన ఎరువులు ఇస్తారు. రైతు ఎరువులను కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే సదరు కంపెనీకి ప్రభుత్వం సబ్సిడీ సొమ్మును జమచేస్తుంది.

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే

ఈ ఏడాది జులై ఒకటో తేదీ నుంచే ఎరువుల పంపిణీకి రైతుల ఆధార్‌కార్డు అనుసంధానం చేసి 'ఈపాస్' యంత్రాల ద్వారా మాత్రమే రాయితీ ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను వ్యవసాయశాఖ అధికారులు తుంగలో తొక్కారు. గత జులై నెల నుంచే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) ద్వారా రైతులు ఎరువుల బస్తాలు కొన్నాకే సదరు కంపెనీల బ్యాంక్ ఖాతాలకే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎరువుల రాయితీ సొమ్ము జమచేయాలనే ఆశయాన్ని అధికారులు ఆదిలోనే నీరుగార్చారు. తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో గత ఖరీఫ్ ప్రారంభంలోనే ఎరువుల పంపిణీకి ఈపాస్ యంత్రాలను ప్రవేశపెట్టారు. అవిభాజ్య ఖమ్మం జిల్లాలో ఈపథకం ఇంత వరకు అమలుకు నోచుకోలేదు. కేంద్ర, ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ ఆదేశాలతోనే గత జూన్ నెలలో ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వ్యవసాయాధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు కలిసి జిల్లాలోని ఎరువుల డీలర్లకు డీబీటీ విధానం, ఈపాస్ యంత్రాల ద్వారా ఫెర్టిలైజర్ విక్రయాలపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు.

ఎరువుల రాయితీ స్వాహాకు కళ్లెం

జాతీయోత్పత్తి సాధకుడైన రైతన్నకు ఇచ్చే వేల కోట్ల రూపాయల ఎరువుల రాయితీ సొమ్ము పక్కదారి పట్టకుండా చూసేందుకు గానూ కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంస్కరణలు చేపట్టింది. దీనిలో భాగంగానే డీబీటీ విధానంలో, రైతు తన వ్యవసాయ భూమికి సంబంధించిన భూసార పరీక్ష ఫలితాల కార్డు ఆధారంగా తనకు కావాల్సిన ఎరువులను రాయితీ ధరకే పొందవచ్చు. ఈవిధానం వల్ల రాయితీ ఎరువులు వ్యవసాయేతర వాణిజ్య అవసరాలకు, నల్లబజారుకు తరలిపోకుండా అడ్డుకట్ట వేయవచ్చని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎరువులు రైతుల దరి చేరకముందే ఎరువుల కర్మాగారాల యాజమాన్యాలు తమ డీలర్ల అంగడి పేరుపై బిల్లులు చేసి భారీ ఎత్తున రాయితీ సొమ్మును కాజేస్తున్నాయి. కొన్నిచోట్ల కరవు నెలకొని పంటలు సరిగా సేద్యం చేయని ప్రాంతాలకు ఎరువులు భారీగా తరలించి, అక్కడి డీలర్ల పేరుపై బిల్లులు చేసి భారీ నిల్వలు ఉంచుతున్నాయి. దీని వల్ల పంటలు సమృద్ధిగా సేద్యం చేసిన ప్రాంతాల్లో ఎరువులు దొరక్క అక్కడి రైతులు నల్లబజారులో ఎరువులు కొనాల్సిన దుస్థితిని గమనించిన ప్రభుత్వం కృత్రిమ కొరతలు సృష్టించే ఎరువుల కంపెనీల డీలర్ల ఆటకట్టించేందుకు గానూ రైతుల ఆధార్ కార్డు ఆధారంగా ఈపాస్ విధానంలో పంపిణీ చేయతలపెట్టింది.



ఎరువుల డీలర్లకు సరఫరా చేయనున్న ఈపాస్ యంత్రం

అంటగట్టే విధానానికి అడ్డుకట్ట

రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొన్ని యూరియా కంపెనీలు సూక్ష్మపోషకాలు, అమైనోయాసిడ్స్ మొక్క పెరుగుదల ఉత్ప్రేరకాల పేరుతో యూరియాతో పాటు రైతులకు అడ్డగోలుగా అంటగట్టటంతో గుదిబండగా మారాయి. యూరియా బస్తా రూ.295లు ఉండగా, దాంతో పాటు రూ.600ల విలువ చేసే 4కిలోల గ్రోత్ ప్రమోటర్(మొక్క పెరుగుదల పోషకం)ని ఒక పేరున్న యూరియా కంపెనీ తన డీలర్ల ద్వారా రైతులకు అంటగడుతోంది. దిక్కు తోచని స్థితిలో యూరియా కోసం రైతులు ఈప్రత్యేక సూక్ష్మ పోషకాన్ని కొనకతప్పటం లేదు. డీబీటీ విధానం అమలైనట్లయితే యూరియాతో పాటు అన్ని రకాల ఎరువులు ప్రభుత్వం కనుసన్నల్లోనే అవసరమైన చోట్ల రైతులకు అందుబాటులోకి వస్తాయి. అంటగట్టే అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు చెబుతున్నారు.

చట్టాలు ఉత్పత్తిదారులకు చుట్టాలుగా మారాయి

యూరియా ధరల నియంత్రణ కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంది. యూరియా(ఈసీఏ) నిత్యావసర వస్తువు పంపిణీ ఉత్తర్వులను సీజన్‌లో సంవత్సరానికి రెండుసార్లు సమీక్షిస్తారు. రైతులు యూరియాను విచ్చలవిడిగా వాడటం వల్ల పంటలకు తెగుళ్లు ఆశించి భూసారం క్షీణిస్తుందని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. తక్కువ ఖర్చుతో సూక్ష్మపోషకాల రూపంలో మొక్కలపై పిచికారీ చేస్తే రసాయన ఎరువుల వినియోగం కొంత అరికట్ట వచ్చని ప్రభుత్వం భావించి ఆదిశగా చర్యలు చేపట్టింది. సూక్ష్మపోషక పదార్థాలపై ప్రచారం నిర్వహించి రైతులను చైతన్య పరచాలని ఆయా యూరియా కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. ఇదే అవకాశంగా అందిపుచ్చుకున్న యూరియా కంపెనీలు స్వయంగా రంగంలోకి దిగి ఇబ్బడి ముబ్బడిగా సూక్ష్మపోషకాల పేరుతో ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో విపణిలోకి ప్రవేశించి అధిక ధరలకు అమ్ముతూ రైతుల నడ్డి విరుస్తున్నాయి. కొన్ని దశాబ్దాలుగా సబ్సిడీ యూరియాతో పాటు తమ సూక్ష్మపోషక వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాయి. కొన్నిసార్లు డీలర్లపై ఎఫ్‌సీఓ 1985 సెక్షన్ 7 ప్రకారం అధికారులు కేసులు నమోదు చేసినప్పటికీ జరిమానాలు చెల్లించి మళ్లీ వ్యవసాయ సీజన్ వచ్చేసరికి యథావిధిగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. వీటన్నింటికీ అడ్డుకట్ట వేయవచ్చనే సదుద్దేశంతో ఎరువుల పంపిణీకి డీబీటీ విధానం అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వం సంకల్పం కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల నెరవేరటం లేదు.

అంతర్జాలం లేకుండా ఎరువుల పంపిణీ ఎలా?

డీబీటీ విధానంలో 'ఈపాస్' యంత్రం ద్వారా ఎరువులను రైతులకు పంపిణీ చేయాలంటే ఇంటర్నెట్(అంతర్జాలం) కనెక్షన్ తప్పని సరిగా ఉండాలి. బలమైన ఇంటర్నెట్ సిగ్నల్స్ అంతరాయం లేకుండా రావాలి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో నెట్ సిగ్నల్స్ సరిగా రావటం లేవు. సెల్ టవర్లు ఉన్న పట్టణాల్లోనే సరిగా సిగ్నల్స్ రావటం లేదు. డీబీటీ యంత్రాలు పెట్టే ముందు ఎరువులు పంపిణీ చేసే అన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్స్ వచ్చే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అందరు డీలర్లు ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులు పంపిణీ చేసే విధంగా మండలానికి ఒక సాంకేతిక ఇంజినీర్‌ను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డీలర్లు కోరుతున్నారు. లేకుంటే డీబీటీ విధానం విఫలమవుతుందని చెబుతున్నారు.

ఏర్పాట్లు జరుగుతున్నాయి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఝాన్సీలక్ష్మికుమారి

ఎరువుల రాయితీ పథకానికి సంబంధించిన డీబీటీ విధానం జిల్లాలో అమలు చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈపాస్ మిషన్లు జిల్లాకు చేరాయి. వీటిని రిటైల్ డీలర్లకు అందిస్తాం. నూతన పథకానికి సంబంధించి అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నాం. వాస్తవానికి సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి ఈవిధానం ప్రారంభం కావాల్సి ఉంది. సమగ్ర రైతు సర్వే ఇతర అత్యవసర పనుల కారణంగా కొంత ఆలస్యం జరిగింది. ఈపథకాన్ని జిల్లాలో అమలు చేయటానికి మేం సిద్ధంగా ఉన్నాం.

ఘనంగా నిత్యకల్యాణం

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. తిరుమంజనం నిర్వహించి సుప్రభాతం పలికి ఆరాధన జరిపారు. భక్తులు స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ విశిష్టతపై వైదిక పెద్దలు చేసిన ప్రవచనం ఆకట్టుకుంది. వైష్ణవ సంప్రదాయంలో విష్వక్సేన పూజ నిర్వహించి పుణ్యాహ వాచనం చేసి కంకణ ధారణ జరిపారు. నిత్య కల్యాణ క్రతువు గురించి అర్చకులు వివరిస్తు మంత్రోచ్ఛారణలకు అనుగుణంగా పూజలు చేశారు. సీతమ్మకు యోక్త్రధారణ చేసి రామయ్యకు యజ్ఞోపవీత ధారణ జరిపారు. మాంగళ్యధారణ పరమానందం కలిగించగా తలంబ్రాల వేడుక కనులకు పండుగైంది. దర్బారు సేవ భక్తిప్రపత్తులను చాటింది. రేపు బంగారు కవచాలంకృతంలో రామయ్య దర్శనం ఉంటుందని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు.



దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, న్యూస్‌టుడే: ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు గార్ల, బయ్యారం, వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన దివ్యాంగుల(అంధులు, బధిరులు, శారీరక దివ్యాంగులు) కోసం ప్రత్యేకంగా కేటాయించిన గ్రూప్ 4, క్లాస్ 4 ఉద్యోగాల నోటిఫికేషన్ వెలువడిందని జిల్లా సంక్షేమాధికారిణి ఝాన్సీలక్ష్మీబాయి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూప్ 4 నుంచి టైపిస్టు, జూనియర్ స్టెనో, జూనియర్ అసిస్టెంట్, ఎంపీహెచ్‌ఏ (ఎఫ్) లైబ్రేరియన్, క్లాస్ 4 నుంచి ఆఫీసు సబార్డినేట్, ఫిషర్‌మెన్ ఉద్యోగాలకోసం దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తు, అర్హత, నిబంధనలు www.khammam.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. వివరాలకు జిల్లా కార్యాలయాన్ని సందర్శించాలని కోరారు.

జలపాతంలో 'సరోవరం'

కీలక సన్నివేశాల చిత్రీకరణ

వాజేడు, న్యూస్‌టుడే: బొగత జలపాతం సినిమాల చిత్రీకరణకు వేదికగా మారుతోంది. గతనెలలో సినిమా పాటను చిత్రీకరించిన విషయం తెలిసిందే. జలపాతంలో బుధవారం 'సరోవరం' సినిమా సన్నివేశాలు, పాట చిత్రీకరణ జరిగింది. నూతన నటీనటులు విశాల్, ప్రియాంక కథానాయకి, నాయకులతో నిర్మిస్తున్న 'సరోవరం' సినిమా సన్నివేశాలను బొగత జలపాతం పరిసర ప్రాంతాలలో చిత్రీకరించారు. జలపాతం రాతికట్టపై పల్లెటూరికి సంబంధించిన ఓ పాటను చిత్రీకరించారు. సినిమాకు సంబంధించిన సంఘటనకు సంబంధించిన సన్నివేశాన్ని నటులు శేఖర్, తదితరులపై చిత్రీకరించారు. జలపాతంలో పల్లెటూరికి సంబంధించిన పాటను కథానాయకి, సహనటులపై చిత్రీకరించారు. పూర్తిగా నూతన నటీనటులతో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శైలజ నిర్మిస్తుండగా మారపల్లి సురేశ్ దర్శకత్వం వహిస్తున్నారు.



జలపాత వద్ద 'సరోవరం' సినిమా పాట చిత్రీకరణకు సిద్ధమవుతున్న నటీమణులు

భద్రాచలం

నర్సాపురంలో ట్రాక్టర్ దొంగతనం

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నర్సాపురంలో మంగళవారం రాత్రి ట్రాక్టర్‌ను ఎత్తుకెళ్లారు. నర్సాపురంలో కాటిబోయిన వెంకటేశ్వరరావు ఇంటి ఎదుట ట్రాక్టర్‌ను పెట్టి రాత్రి నిద్రిస్తున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్‌ను దొంగిలించారు. బుధవారం బాధితుడు వెంకటేశ్వరరావు ఎస్సై బాలకృష్ణకు ఫిర్యాదు చేశారు.

4న డ్రైవర్ సాధికార పథకం శిబిరం

భద్రాచలం, న్యూస్‌టుడే: కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ దారిలోని కొత్తగూడెం క్లబ్‌లో వచ్చేనెల 4న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే శిబిరానికి డ్రైవర్ సాధికారత పథకం దరఖాస్తుదారులు హాజరు కావాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధి కల్పనకు దరఖాస్తు చేసుకున్నవారు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

కూరగాయల ధరలు (కిలో రూ.ల్లో)

భద్రాచలం: ఉల్లిపాయలు 35, టమాట 50, అల్లం 60, బెండకాయలు 40, దొండకాయలు 40, పచ్చి మిరప 50, బంగాళదుంపలు 20, వంకాయలు 40, క్యారెట్ 60, క్యాబేజీ 30, మునగకాయ మూడు 10, చింతపండు 100, చేమదుంపలు 40, ఆనప 15.



భద్రాచలం
ఏషియన్ ఉదయభాస్కర్
ఫిదా
విజయభాస్కర్
అర్జున్‌రెడ్డి
గోపాలకృష్ణ
జయ జానకి నాయక

తాగునీటి ప్రాజెక్టుకు కోత

❖ తాలిపేరు ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టుకు పొంచివున్న ముప్పు

చర్ల, న్యూస్‌టుడే

చర్ల మండలంలోని తాలిపేరు ఫ్లోరైడ్ రహిత తాగునీటి ప్రాజెక్టుకు ముంపు ముంచుకొచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాలిపేరు ప్రాజెక్టు దిగువన నిర్మించిన ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు రక్షణ గాలిలో దీపంలా మారుతోంది. మండల కేంద్రంతో పాటు 20 వేల మంది జనాభాకు తాగునీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఏటా ఎగువనే ఉన్న తాలిపేరు ప్రాజెక్టు నుంచి వర్షాల సమయంలో నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వస్తోంది. ఈ వరద దాటికి ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు కోతకు గురవుతూ వస్తోంది. 2006లో వచ్చిన భారీ వరదకు ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు ప్రాంతం దెబ్బతింటూ వచ్చింది. అప్పటి నుంచి ప్రాజెక్టు నుంచి భారీస్థాయిలో వచ్చే వరద నీటికి కోతకు గురైన ప్రమాద తీవ్రత పెరుగుతూ వస్తోంది. ఏటా కోతకు గురవుతుండటంతో తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం దాపురిస్తోంది. మిషన్ భగీరథ పుణ్యమాంటూ తాలిపేరు ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు గురించి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పట్టించుకోకుండా వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టులో నిర్వహణ పనులు సైతం సవ్యంగా చేయని పరిస్థితులు నెలకొన్నాయి. కోతలకు గురవుతున్న ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు ప్రాంతం వద్ద ఆదిలోనే రక్షణ చర్యలు తీసుకోకుంటే ముప్పు వాటిల్లే ప్రమాదం నెలకొంది. దీంతో అప్పట్లో రక్షణ గోడ నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. గోడ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపారు. అనంతరం ఈ రక్షణ గోడ గురించి అధికారులు మరిచారు. ఈ క్రమంలో ప్రతీ సంవత్సరం తాలిపేరు జలాశయం నుంచి వచ్చే వరద ప్రవాహంతో ఎప్పటికప్పుడు కోత తీవ్రత పెరుగుతుండటంతో ప్రమాదపు అంచున పడిన ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు రక్షణపై నీలినీడలు కమ్ముకున్నాయి. మరోపక్క తాలిపేరు ప్రాజెక్టు వద్ద మూడు అదనపు గేట్ల నిర్మాణం సాగుతోంది. అదనపు గేట్ల నుంచి వరద నీరు వెళ్లేందుకు ట్రెంచ్ తవ్వారు. ఈ వరద సైతం దిగువనున్న ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టుకు ప్రాంతానికి తాకడంతో మరింత ముప్పు వాటిల్లబోతోంది. ఇకనైనా అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


20 వేల మందికి తాగునీటిని అందించే ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు


కోతకు గురైన తాలిపేరు ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు ప్రాంతం

రక్షణ గోడ నిర్మించాలి: రామగిరి అరుణ్



మండల కేంద్రంలో వేలమందికి తాగునీటిని అందించే ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు రక్షణను గాలికి వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా మారింది. తాలిపేరు తాగునీరు ఎంతో రుచిగా ఉంటాయనే భావన ఉంది. అందరూ ఈ నీళ్లు తాగేందుకే ఇష్టపడతారు. అలాంటి ప్రాజెక్టుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అధికారులు. ఇకనైనా రక్షణ గోడ నిర్మించేలా అధికారులు చొరవ చూపాలి.

రక్షణకు చర్యలు తీసుకోవాలి: ఇరసవడ్ల సతీశ్



ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు రక్షణకు చర్యలు తీసుకోవాలి. మంచినీటి ప్రాజెక్టుపై గ్రామీణ మంచినీటి విభాగం అధికారులు నిర్లక్ష్యం వీడాలి. వేలమందికి తాగునీటిని అందించే ప్రాజెక్టును రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మిషన్ భగీరథకు ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టుకు ముడిపెట్టకుండా అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలి.

సీపీఎస్ రద్దు కోరుతూ సామూహిక సెలవు

వాజేడు, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూషన్ పింఛను విధానం రద్దు కోరుతూ సామూహిక సెలవు పెడుతున్నట్లు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వాజేడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడికి వినతిపత్రాన్ని అందించారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని అమలు చేసే సెప్టెంబరు ఒకటో తేదీన ప్రతి ఉద్యోగి నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని జాక్టో కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల భేదం లేకుండా ప్రతీ ఒక్కరూ నిరసన కార్యక్రమాలలో పాల్గొని పాత పింఛను విధానాన్ని కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జాక్టో కమిటీ సభ్యులు నాగేశ్వర్రావు, వెంకన్న, నాగేశ్వర్రావు, రాములు, వీరాస్వామి, రఘుపతి, బాలాజీ, సుజాత, నాగలక్ష్మి పాల్గొన్నారు.


సామూహిక సెలవు దరఖాస్తును కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయునికి అందిస్తున్న ఉపాధ్యాయులు

సారా విక్రయదారులపై కేసులు

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలో కె.లక్ష్మీపురం గ్రామంలో ఎక్జైజ్‌శాఖ అధికారులు నాటుసారా కేంద్రాలపై దాడులు నిర్వహించారు. కె.లక్ష్మీపురం గ్రామంలో కొంతమంది వ్యక్తులు నాటు సారా విక్రయిస్తున్నట్లు ఆబ్కారీ శాఖ అధికారులకు సమాచారం అందడంతో ఆబ్కారీ సీఐ జయశ్రీ ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. సుమారు 6 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడంతోపాటు, విక్రయిస్తున్న లక్ష్మణ్, అర్జున్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నాటుసారా కేంద్రాలపై దాడులు చేసిన వారిలో ఎక్సైజ్‌శాఖ ఎస్సై శైలజా, సిబ్బంది హలీం, రామారావు, వసంత ఉన్నారు.

ఐద్వా నూతన మండల కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ములకపాడు సీతారామయ్య భవన్‌లో బుధవారం ఐద్వా నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఐద్వా నూతన మండలశాఖ అధ్యక్షురాలిగా మర్మం సుజాత, మండల కార్యదర్శిగా సరియం రాజమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వీరిద్దరూ మాట్లాడుతూ.. మహిళా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని అన్నారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోతున్నాయని వీటిని నివారించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించాలని పాలక ప్రభుత్వాలను డిమాండు చేశారు.


అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి రాజమ్మ

భూ దస్త్రాల శుద్ధీకరణను సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ దస్త్రాల శుద్ధీకరణ(పూరిఫికేషన్)ను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు పి.భిక్షం అన్నారు. వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం గ్రామసభ జరిగింది. వెంకటాపురం(జి) రెవెన్యూ పరిధికి చెందిన గ్రామాల భూముల యజమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుద్ధీకరణకు దరఖాస్తులు సమర్పించుకున్నారు. బేసిక్ రెవెన్యూ దస్త్రాలు, ఎస్ఎల్ఆర్ ఆధారంగా భూముల వివరాలను అంతర్జాలంలో నిక్షిప్తం చేసేందుకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు ప్రకటించారు. భూముల నవీకరణకు చేపట్టిన శుద్ధీకరణ ప్రక్రియలో సాగుభూముల యజమానులు విధిగా తమ భూమి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పట్టాదారు చనిపోతే వారి వారసత్వంగా సంక్రమించే భూములకు సంబంధించి హక్కుదారుల పేర్లను అడంగల్‌లో చేర్పులు, మార్పులు, సర్వే నంబర్ల తప్పుగా ధ్రువీకరిస్తే సరి చేసేందుకు ఈ శుద్ధీకరణ ముఖ్య ఉద్దేశమని సూచించారు. ఇప్పటికే మండలవ్యాప్తంగా గ్రామాల్లో సభలను నిర్వహించినట్లు వివరించారు. మండల కేంద్రంతో పాటు రెవెన్యూ పరిధికి చెందిన భూముల యజమానులు దరఖాస్తులు సమర్పించారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద వెంకటాపురం(జడ్) రెవెన్యూ పరిధికి చెందిన భూములకు సంబంధించి గ్రామసభ జరగనున్నట్లు ప్రకటించారు. శుద్ధీకరణ గ్రామసభలో ఆర్ఐ నర్సింహారావు, వీఆర్వోలు రామేందర్, లక్ష్మీ పాల్గొన్నారు.


గ్రామసభలో దస్త్రాల వివరాలను సేకరిస్తున్న తహసీల్దారు భిక్షం


సమావేశంలో పాల్గొన్న దళిత సంఘం నాయకులు

విచారించి చర్యలు తీసుకుంటాం: తహసీల్దారు

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: తప్పుగా కుల ధ్రువీకరణ పత్రాలు ఇతర కులస్థుల పేరుతో అనర్హులు పొంది ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని విచారించి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పి.రామకృష్ణ అన్నారు. బుధవారం భద్రాచలం తహసీల్దారు కార్యాలయంలో దళిత సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇతరులు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు పొందే అవకాశం ఉండదని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర పత్రాలు జారీ చేసేందుకు ఒక విధానం ప్రకారం జరుగుతుందని, తొలుత సంబంధిత వీఆర్‌వోలు అభ్యర్థి కాలనీలోకి ఇంటికి వెళ్లి పరిశీలించి నివేదికను ఆర్ఐ(గిర్దవార్)కు సమర్పిస్తామని, ఆర్ఐ పరిశీలించిన నివేదికలు అన్ని పరిశీలించి మాత్రమే పత్రాలు జారీ చేస్తామన్నారు. వారికి ఆధార్, రేషన్ కార్డులు ఉంటేనే తెలంగాణలో ఇస్తారని ఆంధ్రా ప్రాంతం వారికి ఎలా ఇస్తారని తహసీల్దారు ప్రశ్నించారు. మీ దృష్టికి వస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రజా సంక్షేమానికి యువత పాత్ర కీలకం



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

వెంకటాపురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సంక్షేమానికి యువత కీలకపాత్ర పోషించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఇక్కడి సెర్ఫ్ కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మారుమూల ప్రాంతాలకు చెందిన ప్రజలకు చైతన్యం కలిగించేందుకు చదువుకున్న యువకులు ముందడుగు వేయాలన్నారు. పథకాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈజీఎస్ ఏపీవో చరణ్‌రాజ్, గౌతమి కళాశాల ప్రిన్సిపల్, యువకులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

RK లక్ష్మీబాలాజీ పేపర్ ప్రొడక్ట్స్, జంగారెడ్డిగూడెం. మా వద్ద పేపర్ ప్లేట్స్, బఫే ప్లేట్స్, టేబుల్ రోల్స్ రామెటీరియల్ మిషనరీ లభించును. ✆ 92467 48697, 08821 224631.

పేపర్ ప్లేట్స్ తయారుచేయు హైడ్రాలిక్ & పుల్లీ ఆటోమెటిక్ మెషిన్లు. నెలకు మంచి ఆదాయం, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బ్లూ ఇంపెక్స్, ✆ 076590 77712.

ప్లాస్టిక్ పరిశ్రమ – మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥ ✆ 82978 57528.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 90302 18788.

LED బల్బ్‌లు అమ్మకం కొరకు, డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. Employee Wanted Male or Female. Cell: 9959109879

EDUCATION

★ Inter/SSC One Sitting & Inter/ Dip Fail ఐనా! Degree. చివరి తేది 31st ★ Inter సప్లి/ Reg & NEET & EAMCET Classes. సాయి MEDHA. 9700327445.

శ్రీసాయి TPT College చిట్టిగూడూరు, గూడూరు మండలం, కృష్ణాజిల్లా A.P నందు యాజమాన్య సీట్లు కలవు. సంప్రదించండి. ఫోన్ నెం: 94922 72555.

10thతో ఒకే సం॥లో ఆర్ట్ & క్రాఫ్ట్ చేసి గురుకుల టీచర్స్ పరీక్షలు 31న రాస్తున్న మా విద్యార్థులకు Best of Luck. 2వ బ్యాచ్ క్లాసులు Sept 3rd, నవత బుక్‌స్టాల్, KGM- 9396401400

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

PEOPLE CARE

OLD AGE HOME

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

HOUSE FOR SALE

ఖమ్మం, ఖానాపురంహవేలి ఆదర్శనగర్‌లో H.No.1-2-16/08/A/1, (40x60) ఉత్తరం, పడమర రోడ్ 280 గజాలు గల డబుల్ స్టేర్ ఇల్లు అమ్మకానికి కలదు. Cell 9177032537

కొత్తగూడెం సింగరేణి హాస్పిటల్, విద్యానగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లిలో 45, 35, 30 లక్షలు డబుల్‌బెడ్‌రూమ్, హాల్, కిచెన్, కార్ పార్కింగ్ గల ఇల్లులు, 200 గ॥లు స్థలము అమ్మబడును. పదవీ విరమణ చేసిన వారికి అనుకూలం. శివరావు, 9395149706

PLOT FOR SALE

ముద్ర రిసార్ట్స్ రూ 1818/- లకే చ॥గ॥ హైదరాబాద్ చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర శ్రీగంధం మొక్కలతో ఫాం ప్లాట్లు & రిసార్ట్‌లో మెంబర్‌షిప్ ఫ్రీ. సంప్ర: 8885675511

హర్షిణి డెవలపర్స్
వెంటనే ఉద్యోగం
4వ వార్షికోత్సవ ప్రత్యేక ఆహ్వానము
కస్టమర్లు, మార్కెటింగ్ టీమ్, శ్రేయోభిలాషులు, ఫ్రెండ్స్

ఖమ్మం నగరం నడిబొడ్డున 100 ఎకరాలలో గత 4 సం॥లుగా 6 వెంచర్స్ దిగ్విజయంగా శ్రీగంధం చెట్లు, మలబారు వేప చెట్లు పెంచుతూ కస్టమర్లకు తక్కువ పెట్టుబడితో లక్షలాది రూ॥లు ఆదాయం కలిగిన మంచి భూమి మరియు చెట్లను పెంచే ప్రణాళిక కలిగిన ఏకైక సంస్థ.

ఒక శ్రీగంధం చెట్టు నుండి 6 లక్షలు ఆదాయం వస్తుంది.

ఉద్యోగ వేటలో అలసిపోయి, ఇంకాను లైఫ్ సెటిల్ అవక కొద్దిపాటి జీతం చాలక, సతమతమవుతున్న పరిస్థితులలో మా సంస్థ స్వాగతం పలుకుతుంది. జీవితంలో బాగా ఎదగాలనే కసి, కృషి, పట్టుదల, బర్నింగ్ డిజైర్ కలిగిన వారికి, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు అందరికిని 3/5 సం॥లలో మీ లైఫ్ సెటిల్ చేసే బాధ్యత మాది. రండి మాతో చేతులు కలపండి.

జనరల్ మేనేజర్:
సెల్: 9989384788
చెన్ను కొండయ్యయాదవ్
& టీమ్ సభ్యులు - సత్తుపల్లి

JOBS

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

మణుగూరులోని సాయితేజ ఆటోమొబైల్స్ బజాజ్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్- 2, మెకానిక్స్- 2, హెల్పర్స్- 2 కావలెను. సంప్ర: 9440509779, 9010315647

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేయుటకు 300 మంది యువతి/యువకులు వెంటనే కావలెను. జీతం: 15-25 వేలు (ఇది కన్సల్‌టెన్సి కాదు), ఖమ్మం. సెల్ 9849990541

కొత్తగా ప్రారంభించిన కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, అసిస్టెంట్స్ కావలెను. జీతం: 17,000+ OT కలదు. రూం.+భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

ప్రముఖ ఇండస్ట్రీయల్‌లో పని చేయుటకు ITI ALL ట్రేడ్స్, డిప్లమా ALL ట్రేడ్స్, సూపర్‌వైజర్స్ ఇంఛార్జి సేల్స్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, కం॥ ఆపరేటర్స్, అకౌంటెంట్స్, సెక్యూరిటి గార్డ్స్ కావలెను. ఖమ్మం. సెల్: 7794828251, 7036943278

సెక్యూరిటీ గార్డ్స్ జీతం: 11,600/-, 12 గం॥ డ్యూటీకి, కోదాడ దగ్గర సిమెంటు ఫ్యాక్టరీలో వెంటనే కావలెను. ఫ్రీ రూం, క్యాంటీన్ మీల్స్. ✆ 80995 93593, 93469 73791.

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

శ్రీరామ్ – ద బేబిస్టోర్ ఖమ్మం నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. Billing operator-1, Photoshop Designer-3, Sales Boy/ Girls-5. Ph: 8886935678, 9666471113

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 7799899869, 8142004925.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

అర్జెంటుగా కావలెను. హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th-డిగ్రీ. రూం + భో॥ ఫ్రీ. సంప్ర॥ ప్రముఖ Ltd. కం॥ ✆ 9866192534.

మా సెక్యూరిటీ సంస్థ యందు హైద్రాబాద్‌లో పనిచేయుటకు సె॥సూ॥వైజర్స్, సె॥గార్డ్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 9246663777/ 903001313

ఎటువంటి పెట్టుబడి లేకుండా నెలకు లక్ష వరకు సంపాదించుకునే గొప్ప అవకాశం MLM నెట్‌వర్కింగ్ లీడర్స్, LIC, మార్కెటింగ్ ఎవరైనాసరే సంప్ర: 99517 73344.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

హైదరాబాద్ 5 స్టార్‌హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 12,000- 14,000. రూం+భోజనం ఫ్రీ. ✆ 9885311366/ 9550284808.

Hyd లో ఫిలిమ్ ఫంక్షన్ హాల్స్‌లో 5 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, సెక్యూరిటి గార్డ్స్, బిస్కెట్ కం॥లో హెల్పర్స్ కావలెను. జీతం: 10500-13500/- రూం + భోజనం ఫ్రీ. ✆ 8019777677

మధిరలోని టింబర్ డిపో నందు పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన అకౌంటెంట్ కావలెను. ఆసక్తి గలవారు సంప్ర: 9182986870

ఖమ్మంలోని ఆఫీసు నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, CRO, సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జ్, మేనేజర్స్, అకౌంటెంట్, క్యాషియర్స్ అర్జెంటుగా కావలెను. ఖమ్మం. సెల్: 9491890516

పాల్వంచ, కటకం హోండా టూవీలర్ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, హెల్పర్స్ వెంటనే కావలెను. సంప్ర: 9885426363

1st to 5th Science - 1, Female (Fluency English Must). LKG -1, Female (Experienced), New Victory Talent School. Guttala Bazar, Khammam. Cell: 9553997127

SSS / ఇంటర్ (పాస్ / ఫెయిల్) అయిన 18 మంది స్త్రీ/పు లకూ మా కంపెనీలో ఉద్యోగాలు. జీ: 9000+ బోనస్ 3500 + ఫ్రీ రూమ్, 29 సం॥లోపు వారు వెంటనే సంప్ర: సింధూ ప్రమోషన్స్, MRO ఆఫీస్ దగ్గర, ఖమ్మం. 9966151479

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం, తంజావూరు, చిదంబరం, త్రివేండ్రం, కన్యాకుమారి+ 30 క్షేత్రాలు, Sep 15 న A.C. యాత్ర, దసరాకి Sep 26 న పూరి 5 రో॥ యాత్ర, లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కర్షకుడి కంట్లో ఈసారీ కారమేనా!

- విత్తనలోపంతో రైతుకు ఎనలేని నష్టం
- పట్టించుకోని అధికారులు
- ఎవరికివారే అన్నట్లు వ్యవసాయ, ఉద్యానశాఖల తీరు

కొణిజర్ల, న్యూస్‌టుడే



విత్తనలోపంతో గతేడాది పంట పరిస్థితి ఇలా

రైతులకు నష్టం జరిగినపుడు అధికారులు వారికి బాసటగా నిలబడి కొండంత ధైర్యాన్ని ఇవ్వాలి. ఇది క్షేత్రస్థాయిలో మాత్రం కనిపించడంలేదు. మాకు ఫిర్యాదు రాలేదని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారే తప్ప రైతు పక్షాన నిలబడే పరిస్థితి కనిపించడంలేదు. గతంలో విత్తనలోపంతో కొన్ని వేల ఎకరాల్లో నష్టం జరిగితే ఇంత వరకూ నష్టపరిహారం అందలేదు. ఇప్పుడు జన్యుపరమైన లోపాలంటూ పెద్ద ఎత్తున విత్తన రసీదులను ఓ సంస్థ రైతుల నుంచి తీసుకుంటున్నా వారిలో చలనం లేదు. విత్తనాలకు సంబంధించినంత వరకూ వ్యవసాయ అధికారులదే బాధ్యతని ఉద్యానశాఖ, మిరప పంట ఉద్యానశాఖ పరిధిలోకి వస్తుందంటూ వ్యవసాయశాఖ తప్పుకుంటూ రైతులకు నష్టం కలిగేలా వ్యవహరిస్తున్నారన్నది నిర్వివాదాంశం.

రెక్కల కష్టం ఆవిరి

విత్తనాల్లో జన్యుపరమైన లోపాలున్నాయని తిరిగి తీసుకుంటూ రైతుకు నామమాత్రంగా నగదును ఓ సంస్థ ముట్టచెబుతోంది. ఇదిలా ఉంటే రైతు విత్తనాలు తీసుకువచ్చి నారుగా పోసి తీరా వేసే సమయంలో ఇలా జరిగితే ఎంత నష్టం జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమే. ప్రస్తుతం నర్సరీల్లో ఒక్కొక్క మిరప మొక్క ధర రూ.1గా ఉంది. సంస్థ ఒక్కొక్క విత్తన సంచికి రూ.900 మాత్రమే చెల్లించి రైతు నుంచి అన్ని ఆధారాలు తీసుకు వెళ్తుంది. అంతే కాకుండా నెల రోజుల పాటు నారును సంరక్షించడానికి రైతు పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరులా మారిపోతోంది. ఇప్పుడున్న పరిస్థితిలో ఎకరానికి మిరప నారు కొనాలంటే 14వేల మొక్కలను తీసుకోవాలి. అంటే నారు కోసమే రైతు రూ.14వేల పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. ఇదిలా ఉంటే మిరప నర్సరీలు, వేరే ఇతర ప్రాంతాల్లో నారు కొనుగోలు చేస్తే అది ఎంతవరకు నాణ్యంగా ఉందనేది సందేహంగా మిగిలి పోతోంది. విత్తన సంస్థలు చేస్తున్న ఇలాంటి పనుల వల్ల రైతుల రెక్కల కష్టం ఆవిరైపోవడమే కాకుండా ఆర్థికంగానూ నష్టపోతున్నారు.

పట్టించుకోని అధికారులు

వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పట్టించుకోనట్లు వ్యవహరిస్తుండటంతో అంతిమంగా రైతులు నష్టపోతున్నారు. విత్తన సంస్థ గుట్టుగా నామమాత్రపు నగదు చెల్లించి రైతుల దగ్గర నుంచి రసీదులు వెనక్కి తీసుకుపోవడంపై సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఈ విషయం వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులకు మాత్రం పట్టడంలేదు. రెండు శాఖలు ఈ విషయం తమ దృష్టికి రాలేదని, ఎవరూ ఫిర్యాదు చేయలేదని తెలపడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదిలా ఉంటే విత్తనాల బాధ్యత వ్యవసాయశాఖ అధికారులదని, మిరప సాగు తమ బాధ్యతంటూ ఎవరికి వారే తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మిరప పంట విషయంలో ప్రతి ఏడాదీ ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. సలహాలు, సూచనలూ వ్యవసాయశాఖ అధికారులు ఇస్తుంటే ఆ పంటకు నష్టం జరిగితే మాత్రం ఉద్యాన శాఖను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఏదేమైనా అంతిమంగా కష్టజీవి మాత్రం నష్ట పోవడం మాత్రం ఆగడం లేదు.

అందని నష్ట పరిహారం

గతేడాది కొణిజర్ల మండలంలో 1,100 ఎకరాల్లో విత్తనలోపం కారణంగా రైతులకు నష్టం జరిగింది. సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకున్నప్పటికి ఇంతవరకు రైతుకు ఎటువంటి నష్టపరిహారం అందలేదు. గతేడాది మొదట వేసిన మిరపను తొలగించి మళ్లీ మొక్కలు వేసి పెట్టుబడి పెరిపోయి రైతులు అప్పులపాలయ్యారు. ఒక్కొక్క రైతు ఎకరానికి రూ.50వేల వరకు నష్టపోయినా పైసా పరిహారం దక్కలేదు. కొణిజర్ల, వైరా, బోనకల్లు, ఇతర ప్రాంతాల్లో విత్తనలోపంతో రైతులు నష్టంపోగా ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ సారి పకడ్బందీ ఏర్పాట్లు చేసినా ఏదో ఒక రూపంలో రైతుకు నష్టం జరుగుతునే ఉందనేది వాస్తవం. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి న్యాయం జరిగేలా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మిరప విత్తనాల కలకలంపై ఆరా



కొణిజర్ల, న్యూస్‌టుడే: మిరప విత్తనాల కలకలంపై వ్యవసాయశాఖ అధికారులు బుధవారం ఆరా తీశారు. పల్లిపాడులోని ఓ రైతును కలిసిన జేడీఏ ఝూన్సీలక్ష్మీకుమారి, ఏడీఏ శోభన్‌బాబు, ఏవో అరుణజ్యోతి సంఘటనపై వివరాలు సేకరించారు. ఏ రకం విత్తనాలు తీసుకున్నది, ఎన్ని ప్యాకెట్లు తీసుకొని నారు పోసింది, ప్రతినిధులు వచ్చి ఎలాంటి ఒప్పందం చేసుకున్నారనే విషయంపై రైతును ప్రశ్నించారు. రైతులకు, సంస్థకు మధ్య అవగాహన కుదరడంతో ఫిర్యాదులు అందడంలేదని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు.

← రైతు నుంచి వివరాలు సేకరిస్తున్న ఏడీఏ శోభన్‌బాబు

భద్రాద్రికి తరలివస్తున్న గణనాథులు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో వినాయక విగ్రహాల నిమజ్జన సందడి రోజురోజుకు పెరుగుతోంది. బుధవారం పదుల సంఖ్యలో గణపతులను ఊరేగింపుగా తీసుకొచ్చారు. కరకట్టపై నుంచి ర్యాంపునకు వెళ్లే దారిలో వినాయక ప్రతిమలను తీసుకుని వచ్చి పుణ్యనదిలో కలిపారు. ఇన్ని రోజుల పాటు పూజలు అందుకున్న వినాయక స్వామిని తనివితీరా మరోసారి పూజించి జైబోలో గణపతి మహారాజ్‌కి అంటూ పెద్దపెట్టున నినదిస్తు నిమజ్జనాలు చేశారు. స్నానఘట్టాలలో మూడు మునకలేసి పుణ్యస్నానాలు ఆచరించి భక్తిభావంతో ఇంటిముఖం పట్టారు. రేపటి నుంచి భారీ విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాల్సి ఉంది. అధికారులు ఏమాత్రం అలసత్వం వహించినా భక్తులకు తిప్పలు తప్పవు.



నిమజ్జనానికి గణపతి విగ్రహాలను తీసుకొస్తున్న భక్తులు

రక్తమోడిన రహదారులు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి ▌ఆర్టీసీ బస్సు ఢీకొట్టి ఇద్దరు.. కారు అదుపుతప్పి ఒకరు

చర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎదురు గుట్టల వద్ద బుధవారం ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. భూపాలపల్లి జిల్లా వెంకటాపురం నుంచి భద్రాచలం వైపుగా వస్తున్న ఆర్టీసీ బస్సు.. చర్ల నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సూరవీడు గ్రామానికి చెందిన కెక్కెం శివ(26), ముక్కర లక్ష్మణరావు(46)లను ఎదురుగుట్టల వద్ద మూల మలుపులో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారిద్దరు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ద్విచక్ర వాహనంతో సహా శివ, లక్ష్మణరావు బస్సు కిందకు వెళ్లిపోవడంతో వారిద్దరిని కొంతదూరం వరకు బస్సు ఈడ్చుకుంటూ వచ్చింది. ప్రమాదం గురించి తెలుసుకున్న మృతుల బంధువులు అక్కడికి చేరుకొని రక్తపు మడుగులో పడిపోయిన మృతదేహాల వద్ద గుండెలు అవిసేలా రోదిస్తున్నారు. సూరవీడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో తాత్కాలిక కార్మికుడిగా పని చేస్తున్న శివకు భార్య, చిన్నపాప ఉన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన లక్ష్మణరావుకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. అనుకోని ప్రమాదంలో పెద్దదిక్కయిన వారు ఇలా మృతి చెందడంతో బాధిత కుటుంబాలు తల్లడిల్లిపోతున్నాయి. సంఘటన జరిగిన ప్రాంతానికి చర్ల ఎస్సై టి.సత్యనారాయణ, ఏఎస్సై వెంకటేశ్వరరావు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాలను పంచనామా నిమిత్తం చర్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



లక్ష్మణరావు, శివ(పాతచిత్రాలు)



ప్రమాదం జరిగిన ప్రాంతంలో రక్తపు మడుగులో పడిపోయిన మృతదేహాలు



ప్రమాదానికి కారణమైన బస్సు

రహదారి ప్రమాదంలో వృద్ధురాలు మృతి

బస్వాపురం(కారేపల్లి), న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందిన ఘటన మంగళవారం అర్ధరాత్రి బస్వాపురం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రామవరం ప్రాంతానికి చెందిన గుగులోతు పూర్ణమ్మ(68) ఆరోగ్యం బాగాలేక పోవటంతో కూతురు బానోతు సునితతో పాటుగా మరికొందరు ఆమెను హైదరాబాద్ తీసుకువెళ్లి వైద్యం చేయించారు. కారులో ఇంటికి తిరుగు ప్రయానం అవుతుండగా బస్వాపురం వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో పూర్ణమ్మకు తీవ్ర గాయాలు అవటంతో 108 వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గం మధ్యలోనే మృతి చెందింది. డ్రైవర్ నరేశ్ అక్కడ నుంచి పారిపోయాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ మహ్మద్‌అలీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరకట్న వేధింపుల కేసులో భర్తకు 6 నెలల జైలు శిక్ష

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: వరకట్న వేధింపుల కేసులో భర్తకు 6 నెలల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇవి... దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లికి చెందిన నాగమణికి 16 సంవత్సరాల కిందట భద్రాచలంలోని అశోక్‌నగర్‌కాలనీకి చెందిన రణం శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. వారి వివాహ జీవితంలో ఇద్దరు పిల్లలు పుట్టారు. అనంతరం భర్త శ్రీనివాస్, అత్తామామలు వరకట్నం వేధింపులకు గురి చేస్తున్నారని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని రణం నాగమణి భద్రాచలంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా అప్పటి పట్టణ ఎస్సై, ఇప్పటి సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం భద్రాచలంలోని కోర్టులో నిందితుడు శ్రీనివాస్, అత్తామామలపై అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసులో ప్రాషిక్యూషన్ తరపున సాంబదుర్గాభాయి 8 మంది సాక్షులను విచారించగా భర్త శ్రీనివాస్‌ను దోషిగా నిర్ధారిస్తూ కోర్టు జడ్జి కేకేవీ బులికృష్ణ శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్‌కు కోర్టు కానిస్టేబుల్ ఎల్ సీతారాములు సహకరించారు.

ఉపాధి చూపిస్తామని... ఉసురు తీశారు!

మృత దేహంతో రోడ్డుపై కుటుంబ సభ్యుల ఆందోళన

ములకలపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి చూపిస్తామని తన కొడుకును తీసుకెళ్లిన బండారి రవి, తిరుపతయ్యలు తన కొడుకును పొట్టన పెట్టుకున్నారని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు బుధవారం మృతదేహాన్ని రోడ్డుపై పెట్టి ఆందోళన చేపట్టారు. ములకలపల్లి చర్చి ఏరియాకు చెందిన సంగెం సతీష్ (25) ఉపాధి కోసమని మహారాష్ట్రలోని సోలాపూర్‌కు వెళ్లి అదృశ్యమై.. అనంతరం అతని మృతదేహం వెలుగుచూసిన అంశం పాఠకులకు విధితమే. మృతదేహాన్ని బుధవారం స్వగ్రామం తీసుకువచ్చిన నేపథ్యంలో కుటుంబ సభ్యులు, స్థానికులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ మృతదేహాన్ని రోడ్డుపై ఉంచి ఆందోళనకు దిగారు. అశ్వారావుపేట సీఐ రవికుమార్, పాల్వంచ రూరల్ ఎస్సై సత్యనారాయణ, బూర్గంపహాడ్ ఎస్సై ఉదయ్ కిరణ్‌లు పరిస్థితిని పర్యవేక్షించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తాము ఆందోళన విరమించేది లేదని బంధువులు, గ్రామస్థులు తేల్చి చెప్పారు. దీంతో పోలీసులకు గ్రామస్థులకు మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఆందోళన విరమపించేయడానికి భారీగా పోలీసులు మోహరించినా ఫలితం లేకపోయింది. ఇరువర్గాల పెద్ద మనుషులు మాట్లాడి కుటుంబానికి రూ. 1.25 లక్షలు ఆర్థిక సాయాన్ని బండారి రవి, తిరుపతయ్యలు చేసే విధంగా ఒప్పందం కుదిర్చారు. అనంతరం సతీష్ మృతదేహాన్ని ఖననం చేశారు.



మృతదేహంతో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు, బంధువులు

ఎర్రగుంట వైద్యసిబ్బందికి షోకాజ్ నోటీసులు

అన్నపురెడ్డిపల్లి, న్యూస్‌టుడే: చిన్నపిల్లలకు వేసే టీకాల కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది పనితీరుపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎం అండ్ హెచ్‌వో దయానందస్వామి ఆగ్రహించారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎర్రగుంట ఆరోగ్య ఉపకేంద్రం రెండో ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్ రామారావు, హెచ్ఈవో కృష్ణయ్యకు ఆయన షోకాజ్ నోటీసులు జారీ చేశారు. చిన్నపిల్లలకు వేసే టీకాల సీసాలపై కలిపిన తారీఖు, సమయం లేనందున వారికి నోటీసులు ఇచ్చారు. అలాగే వాటిపై స్టిక్కర్లూ లేకపోవడాన్నీ ఆయన పరిశీలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. అనంతరం దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ సందర్శించారు.



ఎర్రగుంటలో వ్యాక్సిన్ పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో దయానందస్వామి

విద్యుదాఘాతంతో తాపీ కూలీ మృతి

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో తాపీ కూలీ మృతి చెందిన సంఘటన ఖమ్మం గ్రామీణ మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ముదిగొండ మండల కేంద్రానికి చెందిన శ్రీను(35) ఖమ్మం గ్రామీణ మండలం పెద్దతండాలోని సాయి గణేశ్‌నగర్‌లో ఓ ఇంటి నిర్మాణంలో తాపీ పనులు చేస్తూ పక్కనే ఉన్న ఇనపచువ్వను పట్టుకున్నాడు. అది తీగలకు తగిలి విద్యుత్ ప్రసరించడంతో అతడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య

ఉత్తర్వులు విడుదల చేసిన డీఈఓ

ఖమ్మంవిద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యాబోధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.విజయలక్ష్మిబాయి ఆదేశించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఈఆదేశాలు అమలు చేయాలని సూచించారు. ఉచిత విద్యాబోధనకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసి, వాటి ప్రతులను బుధవారం ఖమ్మంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే నాయకులకు అందజేశారు. అధిక మొత్తంలో ఫీజులు చెల్లించి తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించే ఆర్థిక స్తోమత జర్నలిస్టులకు లేదని, ఉచిత విద్యాబోధన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు స్పందించిన కలెక్టర్ తగిన ఉత్తర్వులు జారీ చేయాలని డీఈఓకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈఓ ఉచిత విద్యకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆడపాల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా తెరాస మధిర నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

ఎంపీ పొంగులేటి, కొండబాల సమక్షంలోనే కార్యకర్తల వీరంగం / బేగ్ వ్యాఖ్యలకు నిరసనగా కుర్చీలు విరగ్గొట్టిన కార్యకర్తలు

మధిర, న్యూస్‌టుడే: స్థానిక రెడ్డిగార్డెన్స్‌లో బుధవారం జరిగిన అధికార పార్టీ మధిర నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం రసాభాసగా ముగిసింది. కార్యకర్తల్ని సమన్వయం చేసి పార్టీని బలోపేతం చేయాల్సిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బేగ్ కార్యకర్తలనుద్దేశించి చేసిన వ్యాఖ్యలు కార్యకర్తల ఆగ్రహానికి గురిచేశాయి. 'తెరాసలో చేరితే గొర్రె వస్తుందని.. బర్రె వస్తుందని, ఇళ్లు ఇస్తారని ఆశపడి చేరిన వారు నిరభ్యంతరంగా పార్టీని వీడి వెళ్లవచ్చుని' వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ముఖ్య కార్యకర్తల సభలో గందరగోళం నెలకొంది. పార్టీలోకి ఆహ్వానించి అవమానపరుస్తారా? అంటూ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు కార్యకర్తలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. దాదాపు గంటపైగా సమావేశంలో కార్యకర్తలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కొంతమంది కుర్చీలు విరగ్గొట్టారు. ఈ తంతు అంతా ఎంపీ పొంగులేటి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల సమక్షంలోనే జరిగింది. ఇరువురు నేతలు కార్యకర్తల్ని సముదాయించేందుకు ప్రయత్నించినప్పటికి వారు చల్లబడలేదు. చివరకు సమావేశాన్ని తూతూమంత్రంగానే ముగించాల్సి వచ్చింది. వివరాలు ఇవి... మధిర నియోజకవర్గ తెరాస ముఖ్య కార్యకర్తల సమావేశం సమన్వయకర్త బొమ్మెర రామ్మూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యకర్తల సమావేశానికి ప్రొటోకాల్ పాటించలేదని ఉద్యమంలో పాల్గొన్న వారిని విస్మరించారని కొంతమంది నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం సద్దుమణిగింది. ఆ తర్వాత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతోపాటు పార్టీ పరిస్థితిపై నాయకులు మాట్లాడుతుండగా కొంతమంది నాయకులు తన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. దీంతో మధిర మండల మాజీ అధ్యక్షుడు చీదిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు బాగున్నాయని వీటిలో నాయకులకు ప్రమేయం లేకుండా చేయటం వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పథకాలు అన్నీ లాటరీ పద్ధతిలో చేయటం వల్ల గ్రామస్థాయిలో ఇబ్బంది పడుతున్నామని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ వెంటనే జిల్లా అధ్యక్షుడు బేగ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం జిల్లా పాత్ర నామమాత్రమేనని అధికారంలోకి వచ్చాక కేసీఆర్ బంగారు తెలంగాణ సాధనలో అంతా భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపు మేరకు వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున చేరికలు జరిగాయన్నారు. ప్రభుత్వ పథకాల్లో బర్రెనిస్తారనో, గొర్రెనిస్తారనో వచ్చిన వారు ఉంటే అటువంటి వారు పార్టీలో ఉంటే ఉండండి.. బయటకు వెళ్తే వెళ్లండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. దీంతో కార్యకర్తలు బేగ్ వ్యాఖ్యలపై పెద్దఎత్తున ఆగ్రహావేశాలతో నిరసన వ్యక్తం చేశారు. అధినాయకులు నచ్చుజెప్పేందుకు ప్రయత్నించినప్పటికి ససేమిరా అన్నారు. కార్యకర్తల ఆగ్రహాన్ని చవిచూసిన ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వేదిక నుంచి దిగివచ్చి చేతులు జోడించి దండం పెడుతూ కార్యకర్తలను సముదాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనంతరం కొండబాల కోటేశ్వరరావు, ఎంపీ పొంగులేటి మాట్లాడుతూ... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాము నాడు తెలంగాణ ఉద్యమానికి పరోక్షంగా మద్దతు ఇచ్చి ఇతర పార్టీ నుంచి బంగారు తెలంగాణ కోసమే తెరాసలోకి వచ్చామని పరోక్షంగా బేగ్ వ్యాఖ్యలను తప్పుబట్టి కార్యకర్తలకు వివరణ ఇచ్చారు. దీంతో సమావేశం యథావిధిగా కొనసాగింది.



మాట్లాడుతున్న తెరాస జిల్లా అధ్యక్షుడు బేగ్



బేగ్ వ్యాఖ్యలకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



నాటి నుంచి... నేటి వరకు...

అభయ లయన్స్ క్లబ్ ఆఫ్ వీఎం బంజర్ అధ్యక్షుడిగా 2015-16లో జెన్నారెడ్డి నరసింహారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన విశ్రాంత సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేయటంతో నేత్రదానంపై అవగాహన ఉంది. దీంతో మిగతా లయన్స్ క్లబ్ సభ్యులతో చర్చించారు. ఈ తరుణంలో 2015లో విశ్రాంత నీటి పారుదల వర్క్ఇన్‌స్పెక్టర్ పరిమి సత్యనారాయణమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన నేత్రాలను సేకరించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాటి నుంచి క్రమక్రమంగా ఇది విస్తరించింది. నరసింహారెడ్డి అధ్యక్షుడిగా ఉన్న ఏడాది పదవీకాలంలో 54జతల కళ్లను సేకరించారు. అనంతరం 2016-17లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ముక్కర భూపాల్‌రెడ్డి ప్రజలలో నేత్రదానంపై అవగాహన కలిగించి 52 జతల కళ్లను సేకరించారు.

★ సప్తపది లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా వనమా సత్యప్రసాద్ నేత్రదానంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన ఏడాది కాలంలో 44 జతల కార్నియాలను సేకరించగలిగారు. ప్రస్తుత అధ్యక్షుడిగా మిట్టపల్లి జనార్దన్ జూలైలో బాధ్యతలు స్వీకరించి ఇప్పటికి 2 జతల కళ్లను సేకరించి అంధుల జీవితాల్లో వెలుగులు నింపే ఒరవడిని కొనసాగిస్తున్నారు. ఈ రెండు క్లబ్‌ల సభ్యులు పెనుబల్లి మండలంలోనే గాక వేంసూరు, కల్లూరు కృష్ణాజిల్లా తిరువూరు మండలాల్లోనూ ప్రత్యేక కృషి చేస్తున్నారు. సత్తుపల్లి లయన్స్ క్లబ్ కూడా గతేడాది 30 జతల కళ్లను సేకరించింది.



యడ్లబంజర్‌లో మృతురాలి నేత్రాల సేకరణలో సప్తపది లయన్స్ క్లబ్ సభ్యులు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు.. కంటి చూపు లేకుంటే ఆ కష్టం ఎంతో మాటల్లో చెప్పటం కష్టమే.. పుట్టుకతో కొందరు, ప్రమాదవశాత్తు మరికొందరు చూపు కోల్పోతుంటారు. ఇలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నేడు పలు స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు తమ వంతుగా కృషిచేస్తూ వెలుగురేఖల్ని పంచుతున్నారు. మరణించిన వ్యక్తుల నేత్రాలు మట్టిపాలు చేసే కంటే మరో ఇద్దరు వ్యక్తులకు చూపు ప్రసాదించాలనే సంకల్పం ఎంతో గొప్పది. ముందస్తు అనుమతి పత్రం ఇవ్వకున్నా.. నేడు పలు కుటుంబాల వారు మరణించిన తమవారి నేత్ర కార్నియాలను దానం చేసేందుకు మంచి మనసుతో ముందుకు వస్తున్నారు. గత రెండేళ్లలో వీఎం బంజర్‌కు చెందిన అభయ లయన్స్ క్లబ్, సప్తపది లయన్స్ క్లబ్‌లు 150 జతల కార్నియాలను సేకరించింది. 'చనిపోయినా.. జీవించండి' అంటూ నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగుతున్నాయి.

నేత్రదానం అంశంలో మొదట్లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదు. మరణించిన వారి నేత్రాల్ని దానం చేయడానికి పల్లెవాసులే స్వచ్ఛందంగా ముందుకువస్తున్నారంటే ఈ రెండు క్లబ్‌ల కల్పించిన అవగాహన, స్ఫూర్తి ప్రశంసనీయం. పెనుబల్లి మండలంలో ఎక్కువగా బయ్యన్నగూడెం, పెనుబల్లి, కారాయిగూడెం, లింగగూడెం గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం వెల్లివిరిసింది. దీనిని అన్ని ప్రాంతాలకు విస్తరించడానికి ఆయా సంస్థలు, అధికార యంత్రాంగం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రస్తుతం స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ సేవకులు, గ్రామాల ప్రముఖులు భాగస్వాములవుతున్నారు. సరిగా రెండేళ్ల క్రితం వీఎం బంజర్ నుంచి మొదలైన ఈ కార్యక్రమం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది.

పెనుబల్లి, న్యూస్‌టుడే

అంధుల జీవితాల్లో వెలుగురేఖ

ఆదర్శం



ఒక్కరి నేత్రదానంతో ఇద్దరికి చూపు

మట్టిపాలు చేయకండి.. అంధులకు ఆసరా అవ్వండి!

6 గంటల్లోపు...

వ్యక్తి మృతి చెందిన ఆరు గంటల్లోపు దేహం నుంచి ఇనేత్రాల కార్నియాలను సేకరించొచ్చు. అదే శీతల పెట్టెలో భద్రపరచిన మృతదేహం నుంచి 8 గంటల్లోపు సేకరించే అవకాశం ఉంటుంది. టెక్నీషియన్ వచ్చేదాక ముందుగా మృతదేహం కళ్లపై తడిగుడ్డ ఉంచాల్సి ఉంటుంది. మృతి చెందిన వ్యక్తి కుటుంబికులు, బంధువులు, మిత్రులు, స్థానికులు ఎవరైనా సమాచారం ఇచ్చిన వెంటనే ఆయా సంస్థల ప్రతినిధులు వెళ్లి నేత్రాల సేకరణకు తగు చర్యలు చేపడతారు. సేకరణ కోసం శిక్షణ పొందిన వ్యక్తులు ఉంటారు. నేత్రవైద్యులు, వైద్య సహాయకులు, ఆర్ఎంపీ శిక్షణ పొందిన వారు మరణించిన వ్యక్తి నుంచి కళ్లను సేకరిస్తారు. ఈ ప్రక్రియ దాదాపు 15 నుంచి 25 నిమిషాల్లో పూర్తవుతుంది. వీటిని ప్రత్యేకంగా భద్రపరచి వెంటనే రాజధానిలోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, తదితర సంస్థలకు అప్పగిస్తారు.

గ్రామీణుల్లో చైతన్యం తీసుకువస్తున్నాం

అన్నపురెడ్డి సుంకయ్య, అభయ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు

మొదట్లో ఎవరైనా వ్యక్తి చనిపోతే అక్కడకు వెళ్లేవాళ్లం. బాధలో ఉన్న వ్యక్తులకు నచ్చజెప్పడం ఇబ్బందిగా ఉండేది. వారి దగ్గరి వ్యక్తులతో ఒప్పించి నేత్ర కార్నియాలను సేకరించే వాళ్లం. క్రమక్రమంగా ప్రజల్లో చైతన్యం తెచ్చాం. ఇప్పుడు చాలా మంది తమ కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందితే వారే సమాచారం ఇచ్చి నేత్రాలు తీసుకోమని కోరుతున్నారు.



మట్టిపాలు చేయడం కంటే దానం చేయడం మేలు

మిట్టపల్లి జనార్దన్, సప్తపది లయన్స్ క్లబ్ అధ్యక్షుడు

మరణించిన వ్యక్తి నేత్రాలు మట్టిలో, బూడిదలో కలిపేకంటే నేత్రదానం చేయడం మేలు. ఒక వ్యక్తి కళ్లతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించొచ్చు. మొదట్లో ఇబ్బందులు ఉంటాయి. మేం వాటిని అధిగమించి నేత్రాలన్ని సేకరించాం. ప్రజల్లో ఇంకా చైతన్యం రావాల్సి ఉంది.



నేత్రదానం చేసిన పాత కారాయిగూడేనికి చెందిన నరుకుళ్ల వెంకటనర్సమ్మ

నేత్రదానం మహాకార్యం

జెన్నారెడ్డి నరసింహారెడ్డి, లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మన్



నేత్రదానం పట్ల ప్రజల్లో చైతన్యం పెరగాలి. దీనిపై అపోహలు వీడాలి. ప్రజల్లో నేత్రదానంపై చైతన్యం నింపేందుకు స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు ముందుకు రావాలి. నేత్రదానాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలి. అంధత్వ నివారణకు నేత్రదానం అవసరమనే విషయాన్ని అందరూ గ్రహించాలి. నేత్రదానం మహాకార్యం. అంధులకు చూపునిచ్చే భాగ్యం కలిగించడం కంటే గొప్పతనం మరొకటి లేదని గ్రహించాలి.

◆ నూతన విధానానికి శ్రీకారం చుడుతున్న విద్యుత్తు సంస్థ

◆ ముందస్తు చెల్లింపు విద్యుత్తు మీటర్ల ఏర్పాటు

◆ ప్రయోగాత్మకంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు!

ఇక విద్యుత్తూ.. ముందస్తే



త్వరలో అందుబాటులోకి రానున్న ప్రిపెయిడ్ విద్యుత్తు మీటరు ఇదే

సత్తుపల్లి - న్యూస్‌టుడే

చరవాణిలో మాట్లాడుకోవాలంటే ముందస్తుగా రీఛార్జి చేయిస్తాం... డీటీహెచ్ టీవీలకూ ముందస్తు చెల్లింపులే చేస్తున్నాం.. ఇక ఆ కోవలో విద్యుత్తు మీటర్లూ చేరనున్నాయి... ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటు దిశగా విద్యుత్తు శాఖ కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా వీటిని ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడుతోంది.

మన ఇంటి విద్యుత్తు మీటరులో ఇప్పటివరకూ ఎంత విద్యుత్తు వాడుకున్నాం.. దానికి ఎంత ఖర్చయింది. ఇంకా బ్యాలెన్స్ ఉంది.. అని ఎప్పటికప్పుడు తెలుసుకుని... వెంటనే రీఛార్జ్ చేయించుకునే సౌలభ్యం ప్రీపెయిడ్ మీటర్ ద్వారా కలగనుంది. జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలకు ఉపయోగించే మీటర్లను తొలి విడతలో ప్రీపెయిడ్ మీటర్లుగా మార్చనున్నారు. ఇప్పటికే డిస్కం జిల్లా అధికారులు మండలాల వారీగా ఈ వివరాలనూ సేకరించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధితంచి 7850 విద్యుత్తు మీటర్లు ఉన్నాయి. వీటిలో తొలి విడతలో 2500 మీటర్లను ప్రీపెయిడ్‌కు మార్చనున్నారు. ఇందుకు సంబంధించిన మీటర్లూ ఇటీవల జిల్లా కేంద్రానికి చేరాయి.

ఎలా పనిచేస్తాయంటే?..

ప్రిపెయిడ్ విద్యుత్తుకు సంబంధించి సంస్థ వినియోగదారులకు రెండు పరికరాలు అందజేస్తుంది. వాటిలో ఒకటి మీటరుకు అనుసంధానం చేస్తారు. రెండోది కష్టమరు ఇంటర్‌ఫేస్ యూనిట్. చరవాణికి ఉన్నట్లే మీటరుకూ కీప్యాడ్ ఉంటుంది. మీటరు ఇచ్చేముందు దాని సర్వీసు సంఖ్య, వినియోగదారుని సంఖ్యను దానిలో క్రోడీకరిస్తారు. స్తంభం నుంచి వచ్చే విద్యుత్తు తీగ మీటరు వద్దకు వస్తుంది. విద్యుత్తు రీఛార్జి విక్రయదారుని వద్ద కార్డు కొనుగోలు చేస్తే పన్నెండు అంకెల సంఖ్య ఇస్తారు. ఆ సంఖ్యలను నమోదు చేయగానే విద్యుత్తు సరఫరా అవుతుంది.

◆ ఇంటర్ ఫేస్ యూనిట్ ద్వారానూ విద్యుత్తును ఇంటి నుంచే రీఛార్జి చేసుకునే వీలుంది. ఇంట్లో అంతర్జాలం, వైఫై సదుపాయం ఉంటే నేరుగా డెబిట్, క్రెడిట్ కార్డులను ఉపయోగించి అవసరమైన మేర రిచార్జి చేయించుకోవచ్చు.

◆ విద్యుత్తు నిల్వ ఎక్కువగా ఉంటే ఆకుపచ్చ బల్బు మీటరు వద్ద ఎక్కువగా వెలుగుతుంది. మీటరుపై ఉండే తెరపై నిల్వ ఉన్న సొమ్మును చూపుతుంది. నిల్వ డబ్బు (రీఛార్జి) తగ్గిపోతున్న సమయంలో ఎర్రబల్బు వెలుగుతుంది. ఈ విధానంలో ఎప్పటికప్పుడు వినియోగించుకుంటున్న విద్యుత్తు, ఇంకా ఎంతమేర వినియోగించుకునే అవకాశం ఉందీ ఎప్పటికప్పుడు తెలుస్తాయి.

వివరాలు సేకరించాం..

రమేశ్, ఎస్ఈ, ఖమ్మం

జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్ని మీటర్లు ఉన్నాయి. ప్రీపెయిడ్ మీటర్లు ఎన్ని అవసరం ఉంటుంది? అనే అంశంపై కిందిస్థాయి అధికారుల ద్వారా వివరాలు సేకరించాం. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ముందుగా ప్రభుత్వ కార్యాలయాలకు వీటిని ఏర్పాటు చేయాలనే యోచన ప్రభుత్వానికి ఉంది. తరువాత వ్యాపారులు, కోరుకున్న వారికి వీటిని అందజేసే అవకాశం ఉంది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యుత్తు కనెక్షన్ల వివరాలు

- మొత్తం కనెక్షన్లు : 9,27,500
- గృహ అవసరాలకు వాడేవి: 7,36,740
- వాణిజ్య అవసరాలకు వాడుతున్నవి: 64,543
- వ్యవసాయ కనెక్షన్లు: 1,22,960
- పరిశ్రమలకు సంబంధించినవి: 4,354



కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రం నర్సరీలో పెరుగుతున్న కొబ్బరి మొక్కలు



ఛత్తీస్‌ఘడ్ వెళ్లేందుకు లారీకి ఎగుమతి చేస్తున్న కొబ్బరి మొక్కలు

అశ్వారావుపేట నుంచి అసోంకు..!

'మొక్క'వోని చైతన్యం!

● ఏటా రూ. 10 కోట్ల కొబ్బరి మొక్కల ఎగుమతి

● తెలంగాణ కోనసీమగా అశ్వారావుపేట గుర్తింపు

అశ్వారావుపేట, న్యూస్‌టుడే

కొబ్బరి తోటలనగానే తెలుగు రాష్ట్రాల్లో వెంటనే గుర్తుకు వచ్చేది... అంబాజీపేట, కోనసీమ ప్రాంతాలు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం కోనసీమను మరపిస్తూ అశ్వారావుపేట ప్రాంతం కొబ్బరి మొక్కల పెంపకంలో ప్రత్యేకతను సాధిస్తూ ఎగుమతుల్లోనూ సత్తా చాటుతోంది. తెలంగాణ కోనసీమగా రాణిస్తున్న అశ్వారావుపేట నుంచి అస్సాం, పశ్చిమ బంగ, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, గుజరాత్, ఏపీలోని పలుప్రాంతాలు, తెలంగాణలోని పలు జిల్లాలకు కొబ్బరి మొక్కల్ని ఎగుమతి చేస్తోంది. అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల నుంచే ఏటా రూ.10కోట్ల వ్యాపారం సాగుతోంది. అశ్వారావుపేట ప్రాంతంలోని ప్రభుత్వ, ప్రైవేటు నర్సరీల నుంచి పెద్దఎత్తున కొబ్బరి మొక్కలు ఎగుమతి అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలోని అన్ని జిల్లాలకు ఈ ప్రాంతం నుంచీ ఎగుమతులు సాగుతున్నాయి. అనేక మంది నర్సరీ యజమానులు ప్రత్యేకమైన పాలిథిన్ సంచుల్లో పెంచిన మొక్కలను ఒక్కోటి రూ.50 నుంచి 100 వరకూ విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నర్సరీల్లో ఒక్కో మొక్క రూ.35 ఉండగా ప్రైవేటు నర్సరీల్లో ఆ ధర రెట్టింపు ఉంది.

అందుబాటులో కేరళ రకాలు..

గతంలో కేరళ రకాల కొబ్బరి మొక్కలు చూడాలంటే కేరళ లేదా అంబాజీపేట వెళ్లాల్సి వచ్చేది. నేడు అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల్లోనే వీటిని పెంచుతున్నారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలోని కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రంలో ఏటా సుమారు 2లక్షలు కొబ్బరి మొక్కలు తయారవుతున్నాయి. అందులో ఈసీ టాల్, గంగా బోండాం, మలయన్ఎల్లో డ్వార్ఫ్, మలయన్ ఆరెంజ్ డ్వార్ఫ్, మలయన్ గ్రీన్‌డ్వార్ఫ్ తదితర రకాలు ఈప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. తెలంగాణలో ఏకైక ప్రభుత్వ కొబ్బరి నర్సరీ అశ్వారావుపేటలోనే ఉంది. ఇక్కడ సుమారు 50ఎకరాల విస్తీర్ణంలో కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రంలో పెద్దఎత్తున ఏటా కొబ్బరి నర్సరీ పెంచుతుంటారు. ఇక్కడి కొబ్బరి మొక్కలు మంచి ఫలితాన్ని ఇస్తుండటంతో ఆదరణా పెరిగింది.

ఏటా కోట్లలో ఆదాయం...

కొబ్బరి మొక్కల పెంపకంతో ఈప్రాంత నర్సరీ యజమానులు మంచి ఆదాయాన్ని పొందుతున్నారు. ప్రభుత్వ నర్సరీలో ఒక్కో మొక్క రూ. 35 ఉండగా ప్రైవేటు నర్సరీల్లో రూ. 50 నుంచి రూ. 100 వరకూ విక్రయిస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు నర్సరీల్లో సుమారు 10లక్షలకు పైగా కొబ్బరిమొక్కలు విక్రస్తున్నారు. అత్యధికంగా అసోం, ఛత్తీస్‌ఘడ్, రాష్ట్రంలో కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, జిల్లాలకు ఎగుమతి అవుతున్నాయి. అక్కడ ఒక్కో మొక్క రూ. 100 నుంచి 300 వరకూ విక్రయిస్తున్నారు. దీంతో కొబ్బరి మొక్కల పెంపకం పై నర్సరీ యజమానులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఉత్తమ విత్తనాలను ఎంపిక చేసి నర్సరీల్లో పెంచుతున్నారు.

తెలంగాణలో ఏకైక ప్రాంతం

కిషోర్, ఉద్యాన అధికారి, కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రం



తెలంగాణలో కొబ్బరి మొక్కల పెంపకానికి అనువైన ప్రాంతం అశ్వారావుపేట. ఇక్కడ అన్ని రకాల కొబ్బరి విత్తనాలు లభ్యం అవుతున్నాయి. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల రైతులేగాక తెలంగాణ, ఇతర రాష్ట్రాల నుంచీ ఇక్కడికి వచ్చి కొబ్బరి మొక్కలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం తెలంగాణ కోనసీమగా ప్రసిద్ధిగాంచింది. ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమాలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఈ ప్రాంతం నుంచే మొక్కలు సరఫరా అయ్యాయి. ఏడాదికేడాది కొబ్బరి విస్తీర్ణం పెరుగుతోంది. ఇది శుభపరిణామం.



వంగతోటలో కలుపు నివారణకు రైతులు ఏర్పాటు చేసిన మల్చింగ్ షీటు

ఆలోచనే.. ఆయుధం!

● గట్లకు రక్షణ.. కలుపూ నివారణ ● మల్చింగ్ షీటుతో రెండు ప్రయోజనాలు

ఆలోచన ఆధునికంగా ఉండాలేగాని ఎవరైనా సత్ఫలితాలు సాధిస్తారనుటలో సందేహంలేదు. ఓ రైతు ఆలోచన పలువురికి ఆదర్శంగానూ నిలుస్తోంది. మల్చింగ్ షీట్.. వ్యవసాయంలో నేడు ప్రముఖ పాత్ర పోషిస్తోంది. రైతులకు కలుపు నివారణకు సమర్థంగా పనిచేస్తోంది. మల్చింగ్ షీట్ల వినియోగాన్ని నేడు మెట్ట ప్రాంత రైతులే కాక మాగాణి రైతులూ విభిన్నంగా అందిపుచ్చుకుంటున్నారు.

అశ్వారావుపేట వెంకమ్మ చెరువు పరిసరాల్లోని పలువురు రైతులు వరి మడుల్లో గట్లకు మల్చింగ్ షీటును ఉపయోగించారు. దీనిని గట్టుకు ఒకవైపు వేశారు. ఈ విభిన్న ఆలోచనతో రెండు ప్రయోజనాలు చేకూరుతున్నాయి. ఒకటి గట్లు పటిష్ఠంగా నీటికోతకు గురికాకుండా ఉండేందుకు, రెండోది గట్లపై గడ్డి, కలుపు రాకుండా ఉండేందుకు ఉపయోగపడుతోంది. వీటి వినియోగంతో గట్ల వెంట పెరిగే కలుపుతో వచ్చే దోమలనూ నివారించొచ్చని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఇలా విభిన్న ఆలోచనలతో రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు.

అశ్వారావుపేట, న్యూస్‌టుడే



మాగాణి వరిపొలాల్లో గట్లు వెంబడి వేసిన మల్చింగ్ షీటు

సంబరం శోభితం



కొత్తగూడెం బర్మా క్యాంపులో దీపాలతో ఏర్పాటుచేసిన స్వస్తిక్ ఆకారం, విఘ్నేశ్వరుని మండపం వద్ద భక్తులు



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడు విశేష పూజలందుకుంటున్నాడు. వేడుకల్లో భాగంగా బుధవారం మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలు వంటలను నైవేద్యంగా ఉంచారు. కొత్తగూడెం పట్టణంలోని పలు మండపాలకు సంబంధించిన చిత్రాలివి.

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, న్యూస్‌టుడే



కూలీలైన్‌లో దీపాలు, పుష్పాలతో శివలింగాకృతి



గణేశ్ ఆలయం వద్ద గణనాథుని ప్రదర్శనలో రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే జలగం వెంకటరావు, ఛైరపర్సన్ పులి గీత తదితరులు..



గని ఏరియాల్లో స్వచ్ఛ పక్వాడ

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణిలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తగూడెం ఏరియాలోని సెక్యూరిటీ కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేశారు. సెక్యూరిటీ కార్యాలయం ఆవరణలో అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పిచ్చిమొక్కలను తొలగించారు. చెత్తాచెదారాన్ని ఏరివేసి ప్రాంగణాన్ని శుభ్రంచేశారు. ఎస్వోటూ జీఎం షాలెంరాజు, డీవైజీఎం పర్సనల్ సాల్మన్, సీనియర్ ఎస్వో శ్రీనివాసరావు, డీవైజీఎం సివిల్ సూర్యనారాయణ, ఏరియా వైద్యాధికారి డాక్టర్ సంజీవరావు, సెక్యూరిటీ గార్డులు కేఎం విక్టర్, సుందర్‌రాజు, ఎ.కృష్ణ, శ్రీనివాస్, కె.కుమార్, వి.సురేష్, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.


కొత్తగూడెం: సెక్యూరిటీ కార్యాలయంలో ఆవరణను శుభ్రం చేస్తున్న అధికారులు, సిబ్బంది


కొత్తగూడెం: కార్యక్రమంలో మాట్లాడుతున్న రామలింగేశ్వరుడు

నేడు స్వచ్ఛ పక్వాడ ముగింపు

సింగరేణి స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు జనరల్ మేనేజర్ హెచ్‌ఆర్‌డీ ఎస్‌వీఎస్‌ఎస్ రామలింగేశ్వరుడు తెలిపారు. బుధవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించి చివరి రోజు కార్యక్రమాలను అధికారులకు వివరించారు. గురువారం ముగింపు పురస్కరించుకొని ఉదయం సింగరేణి ప్రధానకార్యాలయంలో ప్రతిజ్ఞ నిర్వహిస్తారని, తర్వాత సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రదర్శనను నిర్వహిస్తామన్నారు. ఉదయం 10.30కు సింగరేణి ప్రధాన వైద్యశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. సమీక్షా సమావేశంలో డీజీఎం పర్సనల్ వి.ఖాదరేంద్రబాబు, డీజీఎం పర్సనల్ నికోలస్, డీజీఎం సివిల్ శ్రీనివాసులు, డీజీఎం ఈ,ఎం ఫిజ్‌రాల్డ్, డీజీఎం ఐఈ ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ జేమ్స్, ఈఈ సివిల్ అశోక్, సీనియర్ ఫారెస్టు అధికారి ఏబీ హరినారాయణ, ఆరోగ్యాధికారి డాక్టర్ సుజాత పాల్గొన్నారు.


ఇల్లెందు: జీఎం కార్యాలయంలో స్వచ్ఛపక్వాడ ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్వోటూ జీఎం, ఇతర అధికారులు, ఉద్యోగులు

జీఎం, ఎస్‌అండ్‌పీసీ కార్యాలయాల్లో స్వచ్ఛ పక్వాడ

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఏరియాలోని జీఎం, ఎస్‌అండ్‌పీసీ కార్యాలయాల్లో బుధవారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని ఎస్వోటూ జీఎం మల్లెల సుబ్బారావు ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు నిర్వహించారు. ముందుగా స్వచ్ఛభారత్ ప్రాధాన్యత తెలుపుతూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశానుసారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తున్నమన్నారు. గనులు, విభాగాలు, వైద్యశాలలు, పాఠశాలలో ఇప్పటికే స్వచ్ఛభారత్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణాధికారి ఎన్.శ్రీనివాస్, పీఎం సీహెచ్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు ఎస్.రామకృష్ణ, రవికుమార్, చెన్నయ్య, సమాచార సమన్వయకర్త సత్యనారాయణపాసీ, సుధాకర్, రక్షణ విభాగం ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

భారజల కర్మాగారాన్ని సందర్శించిన విద్యార్థులు


కర్మాగారానికి వెళ్లేందుకు సిద్ధమైన బృందం

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు బుధవారం అశ్వాపురంలోని భారజల కర్మాగారాన్ని సందర్శించారు. భారజల కర్మాగారం మానవ వనరుల జీఎం సుధాకర్ విద్యార్థులకు భారజల తయారీని చూపించారు. అధ్యయన పర్యటనలో భాగంగా విద్యార్థులు భారజల కర్మాగారానికి వెళ్లి భారజలం తయారవుతున్న తీరును నేరుగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్ శైలజాఝాన్సీ ఆధ్వర్యంలో బీఎస్సీ, ఎంఎస్‌సీఎస్ గణాంకశాస్త్ర విద్యార్థులను అధ్యాపకురాలు ఝాన్సీరాణి భారజల కర్మాగారానికి తీసుకెళ్లారు.

గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్‌ను గెలిపించండి

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ఆ సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఏవీ రామారావు, ఏరియా ఉపాధ్యక్షుడు జి.రవి కోరారు. జేవీఆర్ ఉపరితల గనిలో బుధవారం ఏర్పాటైన పిట్ సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తున్న హెచ్‌ఎంఎస్ యూనియన్‌ను ఈసారి గుర్తింపు సంఘంగా గెలిపించాలని అభ్యర్థించారు. జేవీఆర్ ఓసీ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు చంద్రశేఖర్, నసీంఖాన్, హైదర్‌అలీ, అజ్గర్‌ఖాన్, మహేష్, ఎం.శ్రీనివాస్, కోరిరాంశంకర్, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవీ రామారావు

విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలి

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, సరఫరాలో నష్టాల నివారణకు చర్యలు చేపట్టాలని ఉత్తర మండల విద్యుత్తు పంపిణీ సంస్థ(ఎన్పీడీసీఎల్) సీఎండీ అన్నమనేని గోపాలరావు అధికారులను ఆదేశించారు. స్థానిక విద్యుత్తు విశ్రాంతి భవనంలో బుధవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధికారులతో సీఎండీ సమీక్ష నిర్వహించారు. వినియోగదారులకు నిరంతర విద్యుత్తు సరఫరాను అందించాలని, ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాల నష్టాలను అరికట్టేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీనదయాళ్ పథకం ద్వారా రూ.125లకు పేదలకు అందించే విద్యుత్తు కనెక్షన్లను పెండింగులో ఉంచరాదన్నారు. మండలాల వారీగా ఏడీఈలు, ఏఈలు రైతులకు అందుబాటులో ఉండాలని, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి అంచనాలు రూపొందించాలన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా వచ్చే కనెక్షన్లు పెండింగులో ఉంచవద్దని సూచించారు. విద్యుత్తు విక్రయాలు పెంచాలని, పెండింగు బిల్లు బకాయిల వసూళ్లపై దృష్టిసారించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రమాదాలు జరుగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. అలాగే విద్యుత్తు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి 24 గంటల సరఫరా అందించేందుకు సిద్ధంగా ఉండాలని సీఎండీ అధికారులను ఆదేశించారు. చెడిపోయిన మీటర్లను తక్షణమే మార్చాలని, బిల్లుల వివాదాలు రాకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా అంశాల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించి, కొందరు అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రెండు జిల్లాల ఎస్ఈలు రమేష్, సురేందర్, డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఏపీటీఎస్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎండీ గోపాలరావు

కార్మికులను అయోమయానికి గురిచేయొద్దు



కార్యక్రమంలో మాట్లాడుతున్న శేషయ్య

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: వేతన కమిటీలో పాల్గొన్న ఒక సంఘం కార్మికులను అయోమయానికి గురిచేస్తోందని, తాము ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆ సంఘం చేస్తున్న ప్రచారాన్ని కార్మికులు నమ్మవద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శేషయ్య అన్నారు. బుధవారం శేషగిరిభవన్‌లో ఏర్పాటైన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లేడేలు, 10శాతం హాజరు బోనసుకు 22 మస్టర్లు ఉంటేనే అర్హత పొందుతారనే షరతును జాతీయ కార్మిక సంఘాలు ముందుగా వ్యతిరేకించిన విషయం తెలిసికూడా ఒక్క సంఘమే వ్యతిరేకించినట్లు ఆ సంఘం నాయకులు కార్మికులకు అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. కేవలం ఎన్నికల కోసం కార్మికులను ఇలా తప్పుదారి పట్టించడం తగదన్నారు. కొత్తగూడెం ఏరియా కార్యదర్శి కూసన వీరభద్రయ్య, కార్పొరేట్ కార్యదర్శి వంగా వెంకట్, నాయకులు అప్పారావు, వీరాస్వామి, కె.రాములు, జక్కుల గట్టయ్య, క్రిస్టఫర్, ఇస్మాయిల్, రశీద్, కొదురుపాక రాజేంద్రప్రసాద్, హనీఫ్, నర్సయ్య పాల్గొన్నారు.

సింగరేణి బైపాస్‌లో కారేపల్లివాసుల ఆందోళన

విద్యార్థులతో కలిసి రహదారిపై బైఠాయింపు ★ ఎమ్మెల్యే హామీతో విరమణ

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఇల్లెందు నుంచి కారేపల్లికి వెళ్లే రహదారి చిన్న వర్షానికే పూర్తిగా బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం కారేపల్లి వాసులు, విద్యార్థులు సింగరేణి బైపాస్ డి-బ్లాక్ సమీపంలో రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. జేకే-5 ఉపరితల గని ఏర్పాటుతో సరైన రోడ్డు మార్గాన్ని నిర్మించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు అగ్రహం వ్యక్తం చేశారు. వర్షం వచ్చినప్పుడు, తర్వాత రహదారి నుంచి వాహనాలపై వెళ్తున్న క్రమంలో బురదలో కురకుపోయి కింద పడుతున్నామని దీంతో గాయాలపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు గంటకు పైగా రోడ్డుపై బైఠాయించడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ బానోతు రాజు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకోని ఆందోళనకారులతో నచ్చజెప్పిన క్రమంలో ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. భారీగా బొగ్గు లారీలు ఇరువైపుల భారీగా నిలిచిపోవడంతో బొగ్గు రవాణాకు అంతరాయం ఏర్పాడటంతో ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు సంఘటన స్థలి వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని ఆందోళన విరమించి సహకరించాలని కోరారు. అయినప్పటికి ఆందోళనకారులు వినకపోవడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేరుకోని జీఎంతో మాట్లాడి విలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. సమస్య పరిష్కరించని పక్షంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాను స్తంభింపజేస్తామని హెచ్చరించారు.


సింగరేణి బైపాస్‌పై బైఠాయించి ఆందోళన చేస్తున్న కారేపల్లి వాసులు, విద్యార్థులు

రైతు సమగ్ర సర్వేపై వ్యవసాయాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ఇల్లెందు, న్యూస్‌టుడే: రైతు సమగ్ర సర్వేపై డివిజన్‌లోని ఏడీఏలు, వ్యవసాయాధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ వివిధ మండలాల్లో రైతు సమగ్ర సర్వే తీరు, సర్వే రికార్డులు పూర్తి చేసింది లేనిది అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబరు 9 లోపు రైతు, గ్రామ సమాఖ్యలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. వివిధ మండలాల్లో పట్టాదారు పాసు పుస్తకాలు, అటవీ హక్కు పత్రాలు ఎంత మంది రైతులకు ఉన్నాయో వివరాలు సేకరించారు. సాగు భూమి ఎంత ఉందనేది సేకరించారు. రైతు సమగ్ర సర్వేను కచ్చితంగా నిర్వహించాలన్నారు. పంట రుణాల మాఫీ, పంటల సాగుకు ఎకరాకు రూ.4వేలు ఇస్తుందన్నారు. రైతాంగం తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు లక్కినేని సురేందర్‌రావు, మల్లి బాబుయాదవ్, ఎద్దు మాధవి, ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కనకయ్య

వెలుగులకు మెరుగులు..

- కేంద్ర నిధులతో విద్యుత్ లైన్ల ఆధునికీకరణ
- ఐడీపీఎస్ పథకం కింద రూ.7.75 కోట్లు మంజూరు
- జిల్లాలోని మున్సిపాలిటీల్లో విద్యుత్తు సౌకర్యానికి మెరుగులు

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే

మున్సిపాలిటీల్లో కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలు, దశాబ్దాల నుంచి తరచూ మరమ్మతులకు గురవుతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీం'(ఐపీడీఎస్) పథకం కింద నిధులు కేటాయిస్తోంది. వీటి ద్వారా మున్సిపాలిటీల్లో విద్యుత్తు ఆధునికీకరణ పనులు చేపడతారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అయిదు పురపాలికలున్నాయి. కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వంచ, మణుగూరు, భద్రాచలం మున్సిపాలిటీలకు కేంద్రం ఈ పథకం కింద రూ.7.75 కోట్లు మంజూరు చేసింది. గ్రామాల్లో 'దీన్‌దయాల్ గ్రామ జ్యోతి యోజన' పేరిట ఈ పథకం అమల్లో ఉంది. ఈ నిధులతో అవసరమైన చోట కొత్త సబ్‌స్టేషన్లు నిర్మిస్తారు. అలాగే విరిగిన స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, బలహీనంగా ఉన్న వైర్లను, కాలం చెల్లిన విద్యుత్తు నియంత్రికలను మార్చడం వంటి పనులు చేపడతారు. ఇప్పటికే జిల్లాలోని ఈ అయిదు పురపాలకాల్లో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.

ఇల్లెందు పట్టణంలో కొత్త సబ్ స్టేషన్

ఇల్లెందు పట్టణంలో విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా మరో 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఒకటి ఉన్నప్పటికీ పెరుగుతున్న జనాభాకు విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా మరో దానిని నిర్మిస్తున్నారు. దీని నిర్మాణానికి ఐపీడీఎస్ పథకం కింద రూ.1.30 కోట్లు కేటాయించారు. వీటితోపాటు ఈ పట్టణంలో విద్యుత్తు వ్యవస్థను మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. మున్సిపాలిటీ అధికారులు సూచనల మేరకు ఎక్కడెక్కడ కొత్త స్తంభాలు అవసరమో తెలుసుకుంటున్నారు. నియంత్రికలకు మరమ్మతులు, విద్యుత్ తీగల మార్పిడి వంటివి చేపడుతున్నారు. స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉన్నచోట్ల వైర్లు వేలాడుతున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో వాటి మధ్య కొత్త వాటిని ఏర్పాటుచేసి దూరాన్ని తగ్గించే పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.



లక్ష్మీదేవిపల్లి సబ్‌స్టేషన్ వద్ద మరమ్మతులకు గురైన, కొత్త నియంత్రికలు

తొమ్మిది నెలల్లో పూర్తి: మల్లికార్జున్, ఎన్‌పీడీసీఎల్ డీఈ



ఐపీడీఎస్ పథకం కింద వచ్చిన నిధులతో విద్యుత్ లైన్లను పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇల్లెందు పట్టణంలో కొత్తగా మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నాం. అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లు మార్చుతున్నాం. విద్యుత్ లైన్లు మరమ్మతులు చేయడం, లైన్లను పునరుద్ధరించి నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ పనులు తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలనే లక్ష్యం ఉంది. కాని అంతకంటే ముందే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

'గూడెం'లో కొత్త నియంత్రికలు

కొత్తగూడెం మున్సిపాలిటీలో కొత్తగా 23 నియంత్రికలను మార్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సింగిల్ ఫేజ్ నియంత్రికలను త్రీఫేజ్‌గా మార్చాలని దరఖాస్తులందాయి. వాటిని ఈ పథకం కింద మారుస్తున్నారు. కొత్తగా విస్తరించిన కాలనీల్లో అవసరమైన ప్రాంతాల్లో స్తంభాలు ఏర్పాటు చేసి కండకర్టర్లు మార్చుతున్నారు. 60 కిలోమీటర్ల మేర విద్యుత్ లైన్లను పునరుద్ధరిస్తున్నారు. ఈ ప్రాంతంలో కొత్తగా 300ల స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. భజనమందిర్ సబ్ స్టేషన్‌లో 5ఎమ్వీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో అంతరాయాలకు పరిష్కారం లభించడంతోపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది. వీటన్నింటి వల్ల మరో ఐదేళ్ల అవసరాలకు సరిపోయిన చర్యలు తీసుకున్నట్లయింది.

1న జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు చెందిర అథ్లెట్లు సెప్టెంబరు 1వ తేదీ కొత్తగూడెంలోని ప్రగతి మైదాన్‌లో జరిగే ఎంపికలకు హాజరవ్వాలని అసోసియేషన్ కార్యదర్శి కె.మహీందర్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. 400, 800, 1500 మీటర్ల పరుగు, షాట్‌పుట్, లాంగ్‌జంప్ వంటి అంశాల్లో పురుషులు, మహిళలకు పోటీలు నిర్వహించి ఎంపిక చేస్తారని, ఎంపికైన వారిని సెప్టెంబరు 3న హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి హనుమంతరావును సంప్రదించాలని కోరారు.

పాత పింఛను విధానాన్నే కొనసాగించాలి

వీఆర్వోల భారీ ప్రదర్శన

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్నే కొనసాగించాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో భారీ ప్రదర్శన, కలెక్టరు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న పాలకులు ఉద్యోగుల భవిష్యత్తును కాలరాసే నిర్ణయాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఉద్యోగులు ఐక్యంగా తిరుగుబాటు చేయాల్సి ఉందన్నారు. ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తే పాలన, ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరవని గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యాలయం నుంచి గట్టయ్యసెంటర్, ఆర్డీవో కార్యాలయం, వైరా రోడ్డు మీదుగా కలెక్టరు కార్యాలయానికి వీఆర్వోలు ప్రదర్శనగా చేరుకున్నారు. కలెక్టరు కార్యాలయంలో డీఆర్వోకు వినతిపత్రాన్ని అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సున్నం రామారావు, షేక్ నాగులుమీరాల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం(ట్రెసా) అధ్యక్షుడు కారుమంచి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుంబూరు సునీల్‌రెడ్డి, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటేశ్వర్లు పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి ధరావత్ భాస్కర్, నాయకులు మక్కాల శ్రీనివాసరావు, గోపోజు రాజరత్నం, సీహెచ్.నాగేశ్వరరావు, బియ్యం నరసింహారావు, చీమల నాగేంద్రబాబు, ఆర్.శేఖర్, ఎండీ హుస్సేన్, నరేంద్రప్రసాద్, బాలయ్య, ఇందిర, వీరభద్రం, భాస్కరరావు, రమేష, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రదర్శనలో వీఆర్వోలు

దళితులకు ద్రోహం చేసేవారిపై పోరాటం



మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ విషయంలో స్పష్టత ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక వనభారతి భవన్‌లో కేవీపీఎస్ జిల్లా ప్రథమ మహాసభను కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు, జయ అధ్యక్షతన నిర్వహించారు. సభ ప్రారంభం ముందు ఆ సంఘ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో స్కైలాబ్ బాబు మాట్లాడుతూ తెలంగాణకు దళితున్ని సీఎం చేస్తానని మోసం చేశారని, దళితులపై అధిక సంఖ్యలో దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. నేటికి జిల్లాలోని ఒక్క దళితునికి కూడా మూడెకరాల భూమిని ఇవ్వలేదని ఆరోపించారు. మోసపూరిత వాగ్దానాలను చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్, జిల్లా కార్యదర్శి మెరుగు ముత్తయ్య, రవి, సతీష్, మోహన్‌రావు, రాములు, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరలున్నారు.

Junior Inter STUDY PLAN

Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ఉద్యోగాలు Jobs

రైట్స్ లిమిటెడ్

గుడ్‌గావ్‌లోని రైట్స్ లిమిటెడ్ కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: ఇంజినీర్: మెకానికల్ - 8, ఎలక్ట్రికల్ - 13.

అర్హత: మెకానికల్/ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ప్రథమశ్రేణి మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 31 సంవత్సరాలకు మించకూడదు.

చివరి తేది: **21 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.rites.com**

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయిని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్డు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాలాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసే వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు


భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.



జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ **ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?**

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పుక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ **మరి పేరేంటీ? ఊరేంటీ?**

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ **అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?**


పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్. .. పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.


■ **ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?**

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ **మరి మనం చూడలేమా?**


చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.







వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?

కవలలేరి?

a


b


c


d




పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!





బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశా వెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!


- డి. శ్రీలత, హైదరాబాద్

....

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


- మా.శ్రీ. రాజు, పాల్వంచ



తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

- ఆర్. శ్యామల, హైదరాబాద్

దారేది?



సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

(1 – 4 గడులు, 2 – 6 గడులు, 3 – 3 గడులు, 4 – 5 గడులు, 5 – 3 గడులు, 6 – 6 గడులు)



ప్రశ్న : హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?
- టి. రజని, దేవరపల్లి

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?


జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: రాయగలరా: 1. Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey **రంగు గడుల్లోని పదం:** Season

కవలలేరి: a, c

సుడోకు:



మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

పాల్వంచగ్రామీణం, న్యూస్‌టుడే: పాల్వంచ కేటీపీఎస్ నుంచి వెలువడే కాలుష్యంతో వ్యాధుల బారిన పడుతున్నామని, ప్రజా సంక్షేమాన్ని చేపట్టడంలో కేటీపీఎస్ నిర్లక్ష్యం చేస్తోందని మానస అకాడమీ డైరెక్టర్ ప్రభుకుమార్ అన్నారు. కర్మాగారంపై చర్యలు తీసుకోవాలని ఆధ్వర్యంలో కాలుష్యప్రభావిత ప్రాంతాల ప్రజలతో కలిసి కాలుష్య నియంత్రణ మండలి ఈఈకి వినతి పత్రమిచ్చారు. బుధ



ఈఈకి వినతి పత్రమిస్తున్న ప్రభుకుమార్

వారం కార్యాలయానికి వెళ్లి అనేక సమస్యలతో కూడిన వినతి పత్రమిచ్చారు. కేటీపీఎస్ ప్రజాభిప్రాయ సేకరణ చేసిన హామీల్ని నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఉపాధి కల్పిస్తామని భూములు తీసుకొని కల్పించటం లేదని ఆరోపించారు. సీఎస్ఆర్ పాలసీ కింద నిధులు ఖర్చు చేయకున్నా ఎందుకు మిన్నకుంటున్నారని కాలుష్య నియంత్రణ మండలి అధికారుల్ని ప్రశ్నించారు. ఇదే నిర్లక్ష్యం కొనసాగిస్తే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నామా ప్రసాద్, సర్వేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

★ కేటీపీఎస్‌కు కూతవేటు దూరంలో ఉన్న సీతారాంపట్నం ప్రజలకు కర్మాగారంలో ఉపాధి కల్పించాలని, కర్మాగారంలో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డైరెక్టర్ ప్రాజెక్టులు సి.రాధాకృష్ణకు సీతారాంపట్నం ప్రజలు వినతి పత్రమిచ్చారు. మానస అకాడమీ డైరెక్టర్ ప్రభుకుమార్ ఆధ్వర్యంలో బాధితులు డైరెక్టర్‌ను కలిశారు. ఏడోదశకు సీతారాంపట్నానికి గోడ మాత్రమే అడ్డని, ఇళ్ల పక్కనే కర్మాగారం ఉంటే ఎట్లా బతకాలన్నారు.

తర్వాత చూద్దాం..

(మొదటిపేజీ తరువాయి) జిల్లాలో కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు పురపాలక సంఘాలు ఉన్నాయి. కొత్తగూడెం, ఇల్లెందు పురపాలక సంఘాలకు మాత్రమే పాలక వర్గాలున్నాయి. మిగతా రెండు మణుగూరు, పాల్వంచ పురపాలక సంఘాలకు గత కొన్నేళ్లుగా పాలక వర్గాలు లేవు. ఫలితంగా అధికారులు చెప్పింది వేదంగా మారింది. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 50 డివిజన్లు ఉన్నాయి. ఇష్టారీతిగా ఎక్కడ పడితే అక్కడ నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వం నిర్మించిన మురుగు కాలువలను ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తున్నారు. వైరారోడ్డు తదితర ప్రాంతాల్లో ఇలాంటి బహుళ అంతస్తుల నిర్మాణాలు అనేకం ఉంటాయి. పలుకుబడి కలిగిన వారికి ఒకరకంగా లేనివారి విషయంలో మరోరకంగా వ్యవహరిస్తున్నారు. నచ్చినవారికి నచ్చినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు నచ్చని వారి విషయంలో అదే తీరుగా వ్యవహరిస్తున్నారు. ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి పనులు చేస్తున్నారు. గతంలో కార్యాలయంలో ఓ ఉద్యోగిపై ఏసీబీ అధికారులు దాడిచేసి పట్టుకున్నప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పులేకపోవడం గమనార్హం. అనుమతుల సమయంలో దరఖాస్తుతో పాటు ఇచ్చిన నక్షాకు క్షేత్ర స్థాయిలో నిర్మాణాలకు ఎక్కడా పొంతన ఉండటం లేదు. తాము అనుకున్న విధంగా నిర్మాణాలు చేపడుతున్నా అడిగే వారు లేకుండాపోయారు.

కారులోనే చక్కబెడుతూ..

ఖమ్మం కార్పొరేషన్‌లో అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. నగర పాలక సంస్థలో ఉద్యోగం నిర్వహిస్తున్న ఓ అధికారి తీరు విచిత్రంగా కొనసాగుతోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయన ప్రయాణించే 'కారు'లోనే పనులు చక్కబెట్టుకుంటున్నారు. ఎవరైనా పని నిమిత్తం వస్తే స్థలం పరిశీలన, బిజీగా ఉన్నానంటూ చెబుతూ కారులో కూర్చుండబెట్టుకుంటున్నారు. అనుమతులు ఇవ్వాలంటే ఉండే సాధకబాధకాలు కారులోనే చెప్పి పనులు పూర్తికావాలంటే చేయాల్సిన పనులు పరోక్షంగా చెప్పేస్తున్నారు. మూడో కంటికి కూడా తెలియకుండా సదరు అధికారి చేస్తున్న దందా చూసి అవాక్కవుతున్నారు. గతం నుంచి పలు ఆరోపణలతో పెనవేసుకున్న సదరు అధికారికి కార్పొరేషన్‌లో పాలకవర్గం కుమ్ములాటలను అవకాశంగా తీసుకుంటున్నారు. తనకు అనుకూలంగా మల్చుకుంటున్నారు. ఇటీవల ఓ సినీ కథానాయకుడు నటించిన ఆడియో విడుదల కార్యక్రమం ఖమ్మం నగరంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కార్యాలయంలో నిర్వహించారు. దీనికి సంబంధించిన పాసులను ఆ అధికారికి ఇవ్వకపోవటంతో వెంటనే ఆయనకు నిబంధనలు గుర్తుకువచ్చాయి. నగరంలో అనుమతులులేకుండా సదరు కథానాయకుని ఫ్లెక్సీలను, కటౌట్లను తొలగించాలని సిబ్బందిని పురమాయించడం విశేషం. అంతేకాకుండా తనకు నచ్చిన వారి నుంచి వచ్చిన సిఫార్సులను చేసిపెడుతున్నాడన్న పేరుపొందారు. హైదరాబాద్‌లో తాను నివాసం ఉండే ప్రాంతానికి పిలుపించుకొని ఖమ్మం కార్పొరేషన్ విధులు నిర్వహించడం ఆయనకే చెల్లింది.

నగరం/ పురపాలకం	జనాభా	మొత్తం భవనాలు	అనుమతులు లేని భవనాలు
ఖమ్మం	4,10,000	68,000	12,000
సత్తుపల్లి	39,500	7,200	200
కొత్తగూడెం	89,184	18,750	4,000
పాల్వంచ	1,00,000	17,280	3,000
మణుగూరు	38,000	4,800	4,800
ఇల్లెందు	34,892	7,310	7,310

ఎక్కడెక్కడ ఎలా?

ఖమ్మం: నగరపాలక సంస్థ పరిధిలో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పాలక వర్గం మాటను అధికారులు పెడచెవిన పెడుతున్నారు. ఇష్టమున్న వారికిమాత్రం తమ ఇష్టారీతిన అనుమతులు ఇచ్చేస్తున్నారు. పాలక వర్గం కొలువుదీరి ఉన్నప్పటికీ అధికారుల హవానే కొనసాగుతోంది. కార్పొరేషన్‌లో పాలకవర్గం కుమ్ములాటలు అధికారులకు వరంగా మారాయి. వందల సంఖ్యలో అనుమతులులేని నిర్మాణాలు కొనసాగుతుంటే కేవలం 45 మందికి మాత్రమే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు.

★ **కొత్తగూడెం:** అధికారులకు నచ్చివారికి ఇష్టారీతిగా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. సామాన్యులకు మాత్రం ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఇంటి నెంబర్లు ఇవ్వడంలేదు. ఇంటి నెంబరు లేకపోవడంతో విద్యుత్తు మీటర్లు రావడం లేదు. ఫలితంగా అక్రమంగా మీటర్లు పెట్టుకోవాల్సి వస్తోంది. అధికంగా సొమ్ము వెచ్చించాల్సి వస్తోంది. మ్యూటేషన్(పేరు మార్పిడి) నిలిచిపోయింది. వీటన్నింటికి క్రమబద్ధీకరణ ఆటంకం ఏర్పడుతుంది.

★ **పాల్వంచ:** పురపాలక సంఘం పరిధిలోని మంచుకంటినగర్, సోనియానగర్, సుందరయ్యనగర్, తెలంగాణ నగర్, శ్రీనివాస బంజారా కాలనీలలోని వారికి కనీసం ఇంటి నెంబర్లు కూడా లేవు. పేరు మార్పిడి విషయంలో 390 దరఖాస్తులు వచ్చాయి. కేవలం 20 దరఖాస్తులకే అనుమతులు వచ్చాయి. నాలుగు నెలల నుంచి 370 దరఖాస్తులు ప్రాసెసింగ్‌లో ఉన్నాయి. రెండు నెలలుగా పురపాలకానికి పూర్తి స్థాయి కమిషనర్ లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.

★ **మణుగూరు:** అనుమతులులేని భవనాలే ఉన్నాయి. 2005లో పురపాలక సంఘం ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికలు లేవు. ఎవరికి తోచిన విధంగా ఇళ్ల నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నారు.

★ **ఇల్లెందు:** పురపాలక సంఘం పరిధిలోనూ అదే పరిస్థితి. అయితే పురపాలక సంఘానికి పాలకవర్గం ఉంది.

★ **సత్తుపల్లి:** పురపాలక సంఘంలో అనధికార నిర్మాణాలు ఎక్కువగా కొనసాగుతున్నాయి. ఇంటి నిర్మాణానికి సంబంధించిన అనుమతులు సకాలంలో రావడం లేదు. అనుమతులకు అసలుతోపాటు ముడుపులు చెల్లింపులు ఎక్కువయ్యాయి. ఈ బాధను భరించలేక కొందరు అనుమతులు లేకుండానే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాల విషయంలో పురపాలక సంఘం అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా అనుమతుల రూపంలో రావాల్సిన ఆదాయం రావడం లేదు. అనుమతులు లేని నిర్మాణాలపై పట్టింపులేదు. కానీ సామాన్యులపై మాత్రం తమ ప్రతాపం చూపిస్తున్నారు.

ముగిసిన ఉపకార గడువు

ఉమ్మడి జిల్లాలో నవీకరణ చేసుకోవాల్సిన వారు 27,867మంది

ఖమ్మం సంక్షేమవిభాగం, న్యూస్‌టుడే: ఉపకారవేతనం, బోధన రుసుముల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకునే గడువు బుధవారంతో ముగిసింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, దివ్యాంగులు 59148మంది నవీకరణ చేసుకోవాల్సి ఉండగా, బుధవారం రాత్రికి 31281మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో 39322మంది అర్హులు ఉండగా, వారిలో 21279మంది నవీనీకరణ పూర్తిచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 19826మంది అర్హులు ఉండగా, వారిలో 10002మంది నవీకరణకు దరఖాస్తు చేసుకున్నారు. ఈఏడాది ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సాంకేతిక లోపాల కారణంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకునే అవకాశం లేకుండాపోయింది. అయితే వీరికి అవకాశం కల్పిస్తారని అధికారులు పేర్కొంటున్నారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రుల్లో మాత్రం ఆందోళన వ్యక్తమవుతోంది. ఇంకా బీఎడ్, పీజీ, డీఎడ్ ప్రవేశాలు పూర్తికాకపోవడంతో మరోసారి ఆన్‌లైన్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్న ఆశాభావం విద్యార్థుల్లో వ్యక్తమవుతోంది.

బుధవారం రాత్రి నాటికి ఆన్‌లైన్‌లో నవీకరణ చేసుకున్న విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

జిల్లా	ఎస్సీ	ఎస్టీ	బీసీ	ఈబీసీ	దివ్యాంగులు	మైనార్టీ	మొత్తం
భద్రాద్రి కొత్తగూడెం	1748/3421	3746/8208	3536/6480	469/806	0/1	503/910	10002/19826
ఖమ్మం	4287/8121	4732/8588	9177/17206	1859/3085	1/1	1223/2321	21279/39322

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్స్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమఘుమలు **'వంకాయ బజ్జీ కూర',** మీచేతి వంట **'పెసల పులావ్',** **'మేథి క్యారెట్ ఫ్రై',** జస్ట్ ఎ మినిట్ **'బేసిన్ బర్ఫీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లూ మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా. 9:30).
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **మిస్ 420** (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: **రాధా కల్యాణం** (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాటినీ: **పోకిరి రాజా** (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **ఖబడ్దార్** (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **బుద్ధిమంతుడు** (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00:** పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబికార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్)** – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కోల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

ఎస్వీబీసీ (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: రాజా రాణి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

డీఈవో మారే వేళ ఇదో మతలబు

బాలికల బడికి పొంచి ఉన్న కస్తూర్బా గండం

అధికారుల తీరును తప్పుపట్టిన విద్యా కమిటీ

భద్రాచలం, న్యూస్‌టుడే: ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లు భద్రాచలంలో కొత్తగా ఏర్పాటు కానున్న కస్తూర్బా విద్యాలయం బాలికోన్నత పాఠశాలకు గండంగా మారింది. ఇక్కడే సరిపడా గదులు లేవు. ఇందులో మూడు గదులను కస్తూర్బా కేంద్రం కోసం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఇరుకు గదుల్లో ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడితో ఆగకుండా ఈ పాఠశాల విద్యార్థినులను కస్తూర్బా కేంద్రంలో చేర్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇదే జరిగితే బాలికోన్నత పాఠశాల భవితకు ఇబ్బందులు తప్పవని తల్లిదండ్రుల కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. 50 ఏళ్ల చరిత్రగల బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో కస్తూర్బా కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించలేకపోతే అపవాదు తప్పదు. ఒకవేళ సక్రమంగా నిర్వహించినా ఈ పాఠశాలకు ఇబ్బందులు తప్పవు. కేజీబీవీలో ఆంగ్ల మాధ్యమంలో బోధించడంతో పాటు వసతి సదుపాయం ఉంటుంది. రానున్న కాలంలో తరగతులు అప్‌గ్రేడ్ అవుతాయి. అన్ని సామాజిక వర్గాల వారికి ప్రవేశాలు కల్పిస్తారు. అలాంటప్పుడు ఎక్కడో వసతి గృహంలో చేరి ఈ పాఠశాలలో చదువుకునేకంటే ఏకంగా కస్తూర్బా కేంద్రంలో చేరే అవకాశం ఉంది. ఇదే జరిగితే కాలక్రమంగా బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు కస్తూర్బా వైపు అడుగులు వేసే వీలుంది. ఒకే ప్రాంగణంలో రెండు బాలికల విద్యాలయాల నిర్వహణ దేనికి నిదర్శనమో అధికారులకే తెలియాలి. ఇప్పటికే ఆశ్రమాలు, గురుకుల విద్యాలయాల మెనూకి చాలా మంది విద్యార్థినులు ఈ పాఠశాలను వదిలి వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పుడు అధికారులు చేస్తున్న మాయాజాలంతో బాలికోన్నత పాఠశాలకు ఏదో ఒక విధంగా నష్టం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇక్కడ మాత్రం కేజీబీవీ వద్దని తమ ఆందోళనను బుధవారం అధికారులకు వివరించారు.

బడిబయట విద్యార్థినుల కోసం

బడి బయట విద్యార్థినుల కోసం 6, 7 తరగతుల్లో ఆంగ్ల మాధ్యమం బోధించేందుకు జిల్లాలో 5 కస్తూర్బా విద్యాలయాలు మంజూరవ్వగా ఇందులో భద్రాచలం కూడా ఉంది. ఒక్కో తరగతిలో 40 మందికి ప్రవేశం ఉండగా ఇక్కడి కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినులు లేనప్పటికీ గదుల మరమ్మతుల నిమిత్తం రూ.5 లక్షల నిధులను నీళ్ల ప్రాయంగా వెచ్చిస్తున్నారు. నేడు డీఈవో ఉద్యోగ విరమణ పొందనుండటంతో హడావుడిగా కస్తూర్బాను ఆరంభించేందుకు సంబంధిత అధికారులు కార్యక్షేత్రంలోకి దిగడంతో ఈ మొత్తం వ్యవహారాన్ని బాలికోన్నత పాఠశాల విద్యా కమిటీ వ్యతిరేకించింది. ఈనెల 27న 'ఎందుకీ హడావుడి?' అనే శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైనప్పటికీ ఇక్కడి ఇబ్బందులు పరిష్కరించేందుకు జిల్లా అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. నేడో రేపో కేజీబీవీని ప్రారంభిస్తారన్న ప్రచారం సాగడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలలో అత్యవసరంగా సమావేశమయ్యారు. విద్యా కమిటీలో తాము ఉన్నప్పటికీ తమకు తెలియకుండా గదులను ఎలా కస్తూర్బా విద్యాలయానికి అప్పగిస్తారని ప్రధానోపాధ్యాయిని పద్మను ప్రశ్నించారు. తమ పిల్లలకు సరిపడా గదులు లేనప్పటికీ ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందని అడిగారు. ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలతో గదులను అప్పగించామని చెప్పినప్పటికీ వారు గదులను ఇచ్చేందుకు ఒప్పుకోలేదు. పరిస్థితిని గమనించిన సమన్వయకర్త రాజా శ్రీనివాస్ జిల్లా అధికారులతో కమిటీ అధ్యక్షురాలు దేవితో ఫోన్‌లో మాట్లాడించారు. తాత్కాలికంగా మూడు గదులను ఉపయోగించుకుని తర్వాత మరో చోటకు విద్యార్థులను పంపించేందుకు సదరు అధికారి హామీ ఇచ్చారు. 'ఈ నెల 31న డీఈవో ఉద్యోగ విరమణ చేస్తారు. ఆ తర్వాత వచ్చే అధికారి ఈ హామీని అమలు చేయకపోతే ఇక్కడి విద్యార్థులకు ఇబ్బంది ఉంటుంది కదా' అని కమిటీ సభ్యులు ఫోన్‌లో సదరు అధికారికి వివరించారు. తమ పిల్లలను బాలికోన్నత పాఠశాలలో చేర్పించామని తమకు తెలియకుండా మరోచోట పిల్లలను చేర్పిస్తే సహించేది ఉండదని సభ్యులు పేర్కొన్నారు. కమిటీని అధికారులు సమన్వయం చేయడంతో ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా కస్తూర్బా నిర్వహించుకునేందుకు కొందరు ఒప్పుకున్నారు. ఇక్కడి విద్యార్థినులను మాత్రం అక్కడ చేర్పించవద్దని తేల్చి చెప్పారు.



విద్యా కమిటీతో సమావేశమైన అధికారులు

వచ్చిన కస్తూర్బా కేంద్రం పోకూడదని

కె.వెంకటేశ్వరరావు, ఎంఈవో

శాశ్వత ప్రాతిపదికన కస్తూర్బా కేంద్రాన్ని ఐటీడీఏ సమీపంలో నిర్మించనున్నారు. అప్పటి వరకు 6, 7 తరగతులను బాలికోన్నత పాఠశాలలో తాత్కాలికంగా నిర్వహించాలని జిల్లా అధికారులు సూచించారు. ఆలస్యంగా మంజూరవ్వడం వల్ల ఈ ఇబ్బంది తలెత్తింది. తల్లిదండ్రులకు ఇష్టం లేకుండా కస్తూర్బా కేంద్రంలో విద్యార్తినులను చేర్పించుకోం. ప్రస్తుతం డ్రాపవుట్లు లేని మాట నిజమే.

పోలీసులు... దాడులు, నిర్బంధాలు నిలిపివేయాలి

ఇల్లెందులో ఎన్డీ భారీ ప్రదర్శన



నిరసన సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇల్లెందు సబ్‌డివిజన్ మన్యం ప్రాంతాల్లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యకర్తలు, సానుభూతి పరులు, నాయకుల ఇళ్లపై తెరాస ప్రభుత్వం పోలీసులతో నిర్బంధ సోదాలు, తనిఖీలు చేయిస్తుందని వెంటనే వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో బుధవారం భారీ ప్రదర్శనను నాయకులు చేపట్టారు. స్థానిక కార్యాలయం నుంచి ఆంబజార్ మీదుగా ప్రదర్శన పాతబస్టాండ్ చేరుకుంది. అనంతరం ఏర్పాటైన నిరసన సభలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఇల్లెందు జడ్పీటీసీ సభ్యుడు చంద్ర అరుణ ప్రసంగించారు. ఎన్డీ అజ్ఞాత దళాలనే లక్ష్యంగా చేసుకోని పోలీసులు మన్యం ప్రజలపై ఒత్తిడి తీసుకోస్తూ భయాభ్రాంతులకు గురిచేస్తున్నరన్నారు. సుదీర్ఘ కాలంగా ఆదివాసీ, గిరిజన గ్రామాల ప్రజలకు అండగా పని చేస్తున్న పార్టీ నాయకులను అరెస్టు చేసి ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఇటీవల కాలంలో పార్టీ ఆజ్ఞాత దళ రిజీనల్ కార్యదర్శి ఆవునూరి మధుతోపాటు మరో ఇద్దరిని అక్రమ అరెస్టులు చేసి ఆయుధాల చట్టం, ఉపాచట్టం కింద రాజద్రోహం కేసులను పెట్టి నిర్బంధించారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు లింగన్న, రమేశ్, ప్రసాద్‌ను పోలీసులకు అప్పచెప్పకపోతే ఎన్‌కౌంటర్ చేస్తామని కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారన్నారు. పార్టీ నాయకులు, ప్రజలపై గ్రామాలపై ప్రభుత్వం సాగిస్తున్న నిర్భంధాలను, దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రతిఘటన పోరాటాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. విప్లవోద్యమంలో అరెస్టులు పోలీసుల వేధింపులు, పార్టీ త్యాగాలను చేసిన చరిత్ర ఎన్టీకి ఉందన్నారు. కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, ఏఐకేఎంఎస్ కార్యదర్శి నాయిని రాజు, పట్టణ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు సావిత్రి, కిరణ్, ఆర్.బోస్, డి.ప్రసాద్, అజయ్, భద్రయ్య, జలీల్‌పాషా, సారంగపాణి, కొండపల్లి శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎన్డీ శ్రేణులు, నాయకులు

కార్మికుల విలీన ప్రక్రియలో కృషి అభినందనీయం

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులైన కాంట్రాక్టు కార్మికులందర్ని విలీన ప్రక్రియలో ఇ-1535 రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్ విశేష కృషి చేశారని హెచ్-43 రాష్ట్ర నాయకుడు పీవీ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ జెన్కోలో 4242 కాంట్రాక్టు కార్మికుల్ని అధికారులు గుర్తించి, 2911 మందిని మొదటి దశలో విలీనం చేశారని, రెండో దశలో 788 మందిని విలీనం చేయడంతో కాంట్రాక్టు కార్మికుల మోముల్లో వెలుగు నిండాయన్నారు. సీఎం కేసీఆర్, ఇంధన మంత్రి జగదీష్ రెడ్డి, సీఎండీ ప్రభాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నచిన్న సాంకేతిక తప్పిదాలతో కొన్ని పేర్లు విలీన జాబితాలో రాలేదని ఎవరూ అధైర్య పడవద్దని సూచించారు. ప్రతి కార్మికుడికి న్యాయం చేయడానికి ఇ-1535, హెచ్-43 సంఘాలు కృషి చేస్తున్నాయన్నారు. హెచ్-43 రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు రాములు, బషీర్, వీరస్వామి, యుగంధర్, రహ్మతుల్లా, నర్సిరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కోనేరు హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కోనేరు నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కాలంలోనే కొత్తగూడెం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోనేరు సత్యనారాయణ అన్నారు. బుధవారం కోనేరు నాగేశ్వరరావు జయంతి వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. భజనమందిర్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకలను ఏర్పాటు చేశారు. కోనేరు 81వ జయంతి సందర్భంగా 81 కిలోలున్న కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. తెదేపా కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ తన తండ్రి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అనునిత్యం తపించేవారని, కిన్నెరసాని జలాలను కొత్తగూడెం తీసుకొచ్చి ప్రజల దాహార్తి తీర్చారని అన్నారు. 120 మంది యవకులు రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ రావి రాంబాబు, పాల్వంచ ఎంపీపీ భూక్యా అరుణ, తెదేపా నాయకులు కంచర్ల గోపాలకృష్ణ, తిరుపతిరావు, గుగులోతు కృష్ణ, గుత్తా కృష్ణారావు, రామ్మూర్తి నాయుడు, కాపా కృష్ణమోహన్, స్టీవెన్, ఆవాల శ్రీనివాస్ యాదవ్, నేతల రత్నమణి, ప్రమీల, ధనలక్ష్మి, పద్మావతి, టీఎన్‌టీయూసీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచందర్‌రావు, ముక్కా కనకేశ్వరరావు, మోరిశెట్టి మోహన్‌రావు, పల్లబోతు వాసు, అడపాల పార్వతి, సత్యభామ, చింతల శివప్రసాద్, ఎ.బి.చారి తదితరులు పాల్గొన్నారు.



కోనేరు జయంతి సందర్భంగా రక్తదానం చేస్తున్న యువకులు